


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
నవంబరు 16, 2023

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-




## పాకిస్తాన్‌లో భూకంపం

- 5.2 తీవ్రత నమోదు!
- ప్రతిరోజూ ఏదోఒకచోట భూకంపాల ఘటనలు
- ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చి పరుగులు
- గత సెప్టెంబర్ 8న మొరాకోలో సంభవించిన భూకంపం,

## 2024లో సంకీర్ణ సర్కారు ఖాయం..

- బీఆర్ఎస్‌దే హవా: సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం
- కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణను ఎప్పుడూ పట్టించుకోలేదు
- బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- తెలంగాణను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని
- ధరణి తీసేస్తే చాలా ప్రమాదాలు వస్తాయి..
- దొంగ కాంగ్రెస్‌ను నమ్మి మోసపోకండి..
- సంక్షేమంలో మనకు ఎవరూ సాటి లేరు..




నిజామాబాద్/మెదక్

2024లో దేశంలో సంకీర్ణ సర్కారు ఏర్పడటం ఖాయమని సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజల అండ ఉంటుందని ఆకాంక్షించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణను ఎప్పుడూ పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. నిజామాబాద్ బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసమని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు.



## బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓటేస్తే ఎలాంటి మార్పు రాదు

- కుటుంబ, అవినీతి పాలనను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సాగిస్తున్నాయి
- తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 111 స్థానాల్లో, జనసేన నుంచి 8 మంది బరిలో ఉన్నారు
- రాష్ట్రంలో 10 రోజులుగా బీజేపీకి అనుకూలమైన వాతావరణం ఏర్పడింది
- కొందరు దొంగ కంపెనీల పేరిట సర్వేలు చేస్తున్నారు
- ఇంట్లో కూర్చుని సర్వే నివేదికలు రిలీజ్ చేస్తున్నారని మండిపడ్డారు.
- సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడితే దేశాభివృద్ధి జరగదు
- సంకీర్ణం జరిగితే కేసీఆర్ వెంట వచ్చే ఏకైక పార్టీ ఎంఐఎం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

హైదరాబాద్:

ఈ అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్ కు సంబంధించినవని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. కు ఓటేస్తే నష్టమే తప్ప ఎలాంటి మార్పు రాదని అన్నారు. కుటుంబ, అవినీతి పాలనను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సాగిస్తున్నాయని దుయ్యబట్టారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 111 స్థానాల్లో, జనసేన నుంచి 8 మంది బరిలో ఉన్నారని చెప్పారు. బీజేపీ తరుపున నామినేషన్ వేసిన వారు దాదాపు ఉపసంహరించుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో 10 రోజులుగా బీజేపీకి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని కిషన్ రెడ్డి అన్నారు. కొందరు దొంగ కంపెనీల పేరిట సర్వేలు చేస్తున్నారని ఆరోపించారు. ఇంట్లో కూర్చుని సర్వే నివేదికలు రిలీజ్ చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ, జనసేన తరపున

## ఇజ్రాయెల్ దాడులపై కౌంటర్లు..

- ఇజ్రాయెల్ ప్రభుత్వం సంయమనం పాటించాలని నేను కోరుతున్నాను
- గాజాపై ఇజ్రాయెల్ దాడులను ప్రపంచమంతా చూస్తోంది
- యుద్ధంలో సామాన్య పాలస్తీనియన్లను అడ్డుపెట్టుకోవడం సరికాదు
- ఇజ్రాయెల్ దాడులపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర వ్యాఖ్యలు

## ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం



- కేసీఆర్ పదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం
- రెండుసార్లు మంత్రిగా ఉన్న ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ జిల్లాకు ఏమీ చేయలేదు
- కాంగ్రెస్ విజయభేరి సభలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే నిర్మల్ జిల్లాను దత్తత తీసుకుంటానని హామి
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముందుగా నిర్మల్ మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తాం

నిర్మల్

సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. రెండుసార్లు మంత్రిగా ఉన్న ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ జిల్లాకు ఏమీ చేయలేదని విమర్శించారు. నిర్మల్‌లో కాంగ్రెస్ విజయభేరి సభలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే నిర్మల్ జిల్లాను దత్తత తీసుకుంటానని హామి ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని రేవంత్ రెడి అన్నారు.

## భారీగా నామినేషన్ల ఉపసంహరణ

- గజ్వేల్‌లో ఏకంగా..
- కాంగ్రెస్‌లో రెబల్స్‌తో అధిష్టానం జరిపిన చర్చలు ఫలప్రదం
- బీజేపీ రెబల్స్ సైతం భారీ సంఖ్యలోనే నామినేషన్లు వెనక్కి
- సగానికి సగం అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణ



హైదరాబాద్:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం.. నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారంతో ముగిసింది. భారీ సంఖ్యలోనే అభ్యర్థులు తమ నామినేషన్లను వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. బుజ్జగింపులు, చర్చల నడుమ ప్రధాన పార్టీల రెబల్స్‌తో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం తమ నామినేషన్లను విత్ డ్రా చేసుకోవడం లాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్‌లో రికార్డు స్థాయిలో నామినేషన్లు దాఖలు కాగా.. సగానికి సగం అభ్యర్థులు

## అసైన్డ్ భూములకు హక్కులిస్తాం

వాటిని అమ్ముకోవచ్చు, బ్యాంకుల్లో కుదువ పెట్టుకోవచ్చు: కేటీఆర్

దరిద్రానికి నేస్తం.. కాంగ్రెస్ హస్తమని విమర్శ .. వారిని నమ్ముకుంటే నష్టపోతామని వ్యాఖ్య

ఆగం కాకుండా ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి ..

వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో రోడ్‌షోలు

2లో





2లో

## బీఆర్ఎస్ పాలనలో యువత భవిష్యత్తు నాశనం

కాంగ్రెస్ పార్టీ ధ్వజం

మద్యానికి, డ్రగ్స్‌కు బానిసలను చేశారు... 10 అంశాలతో యూత్ చార్జిషీట్ విడుదల చేసిన కాంగ్రెస్



## ఘనంగా భారత సహకార వారోత్సవాలు

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: నవంబర్15: సహకార రంగంలో అభివృద్ధి పథంలో పని చేస్తున్నామని గాయత్రి బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గాయత్రి బ్యాంకు కార్యాలయ ఆవరణలో 70వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా సహకార పతకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు ఈసందర్భంగా వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ ఆర్థికవ్యవస్థలో సహకార రంగం కీలకపాత్ర పోషిస్తుందని 2000లో ఒక సహకార అర్బన్ బ్యాంకు ప్రారంభించిన గాయత్రి బ్యాంకు 23 ఏళ్ల కాలంలో సహకార స్ఫూర్తితో పని చేస్తూ మల్టిస్టేట్ బ్యాంకుగా వృద్ధి సాధించిందన్నారు అన్ని రంగాల్లో సహకార వ్యవస్థల అభివృద్ధి కృషి చేస్తున్నాయని సహకార రంగంలో పని చేస్తూ గాయత్రి బ్యాంకు కూడా వ్యాపార వృద్ధి, బ్రాంచీల విస్తరణతో నూతన ఉద్యోగాల కల్పన చేయడంజరుగుతుందన్నారు. తక్కువ వడ్డీకి బంగారు ఆభరణాలపై రుణాలు, బ్యాంకింగ్ కరస్పాండెంట్ నియామకంతో విస్తృత సేవలను అందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు పాలకవర్గం బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



### కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఓటు వేస్తే మజ్లీస్ కు వేసినట్లే : కిషన్ రెడ్డి
### బంజారాహిల్స్ కాదు మహేశ్వరాన్ని బార్కస్ చేస్తారు... తస్మాత్ జాగ్రత్త
### సబిత, కేఎల్ఆర్ కు ఇక్కడ ఓటు - ఇల్లు లేదు
### బీఆర్ఎస్ డబ్బులకు అమ్ముడుపోతే మరో ఐదేళ్లు నష్టపోతాం
### మహేశ్వరం గిరిజన గర్జనలో గర్జించిన అందెల శ్రీరాములు

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిది నవంబర్ 14 : సేవాలాల్ స్ఫూర్తితో గిరిజన బిడ్డలకు ఇవ్వాల్సిన 10 శాతం రిజర్వేషన్ ను తప్పకుండా బీజేపీ అధికారంలోకి రాగానే ఇస్తామని కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇవాళ మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహా కుమారుడు కార్తీక్ రెడ్డి చేస్తున్న అక్రమాలు, భూకబ్జాలపై తీవ్ర స్థాయిలో కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. అమ్మ, కొడుకు తిన్న సంపదను వడ్డీతో సహా కక్కిస్తామన్నారు. బీఆర్ఎస్, మజ్లిస్ రెండు పార్టీలు ఒక్కటేనన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసిన బీఆర్ఎస్ కు వెళ్తుందన్నారు. అందరికీ అందుబాటులో ఉండే అందెల శ్రీరాములుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతకు ముందు బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ సబిత, కాంగ్రెస్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి ఇక్కడ ఇల్లు-ఓటు లేదన్నారు. మహేశ్వరం నియోజకవర్గంపై తోడేళ్ల మందలెక్క దోచుకునేందుకు వచ్చారని ఆరోపించారు. ఓటర్లు విజ్ఞతతో ఓటు వేసి... ఇద్దరినీ పొలిమేర దాటించాలని కోరారు శ్రీరాములు యాదవ్ అందెల. ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధులు తూళ్ల వీరేందర్ రెడ్డి, గంగాపురం వెంకటరెడ్డి, మాజీ ఎంపీలు కొండా విశ్వేశ్వరరెడ్డి, రవీందర్ నాయక్, మంగ్యా నాయక్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, జీఎస్ సుదర్శన్ రెడ్డి, జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, కడారి జంగయ్యయాదవ్, అనంతయ్య, అసెంబ్లీ కన్వీనర్ ఏల్మేటి దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు మాధవాచారి, ఎంపిటిసి లు సుదర్శన్ యాదవ్,శ్రావణ్ ,మునావత్ దేవేందర్ ,మిద్దె సుదర్శన్ రెడ్డి,గిరిజన నాయకులు దేశ్యనాయక్ సహా ప్రజా ప్రతినిధులు, బీజేపీ, బీజేవైఎం, గిరిజన సహా అన్ని మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




### తెలంగాణ రాష్ట్ర ప్రజలే మా అధిష్టానం
### ఢిల్లీని అడిగే అవసరం లేని నాయకుడు కేసీఆర్ గారు
### మంత్రి సబితా ఇంద్రారెడ్డి
### గ్రామ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన జనం
### సబితమ్మకు జననీరాజనం

కందుకూరు వార్త మిర్రర్ నవంబర్ 15 : ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం పులిమామిడి గ్రామం, దన్నరం, చిప్పలపల్లి, మురళి నగర్ గ్రామాల్లో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూరైతుబంధు అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యం,కాంగ్రెస్, బిజెపి పార్టీలో అధికారంలోకి వస్తే రైతుబంధు, దళిత బంధు, బీసీ బందు, గిరిజన బంధు, అన్నీ అన్ని పథకాలు కూడా బంద్ రాష్ట్రంలో 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తుంటే కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డి మాత్రం కేవలం నాలుగు గంటల విద్యుత్ చాలు అని అంటున్నాడు.ఈ విషయంలో ప్రజలే నిర్ణయించాలి. మంచినీటి సమస్య ఏర్పడుతుంది, రెక్కాడితే డొక్కాడని నిరుపేదలు ఆగమవుతారు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుంది.కాంగ్రెస్, బిజెపి అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం మరోసారి ఆగమవుతుంది.ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక విజన్ ఉన్నటువంటి నాయకుడు. అన్ని రంగాలను అభివృద్ధి పరచుకుంటూ దశలవారీగా ముందుకు తీసుకెళుతున్న ముఖ్య నాయకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్.తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే,లవని పట్టా భూములు ఉన్నవారు ఎవరు తక్కువ ధరలకు భూములు అమ్ముకోవద్దు ఎవరు అధైర్యపడవలసిన అవసరం లేదు పట్టా భూములు మాదిరిగానే లవాని పట్టాలకు పూర్తి హక్కులు కల్పించబడును మీకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారు రేపు మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రభుత్వం ఏర్పడగానే మీకు పక్కా పట్టాలు అందజేస్తాం.బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని అంశాలను కూడా ప్రభుత్వం ఏర్పడగానే అన్ని అమలు చేస్తాం.అభివృద్ధి చేశాను మరొకసారి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించవలసిందిగా గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, భారీగా పాల్గొన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపూర్ డివిజన్ లో ప్రచారం నిర్వహించిన బండారి లక్ష్మారెడ్డి

నాచారం వార్త మిర్రర్ నవంబర్ 15 :మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీ, మల్లికార్జున నగర్ కాలనీ, బ్యాంక్ కాలనీలలో ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని గడప గడపకు వెళ్లి ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ప్రచార కార్యక్రమం లో భాగంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ కాలనీ వాసులు పలువురు స్వచ్ఛందంగా నాగ గోపాల కృష్ణ, బోనగిరి వెంకటేష్, చేగురి పరమేష్, కళ్యాణ్, నరేష్, ఉట్టిపల్లి వాసు,రామాచారీ, భరత్ కుమార్,గంగాధర్ రావు, బాలకృష్ణ, వీరా రాగావులు, చేగురి మీరా, ఆవుసుల వెంకటమ్మ, ఆవుసుల సత్తమ్మ మరియు కాలనీ సభ్యులు చేరారు. కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిలు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





### బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్
### యాదవ్ గెలుపు కోసం వెల్జల్ గ్రామంలో ఇంటింటా ప్రచారం
### బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 15రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుర్క జైపాల్ పాల్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం నమ్మకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అందిన సంక్షేమ పథకాలు. గ్రామాల అభివృద్ధి. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీళు అందించిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అని గడప గడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్,గ్రామ కమిటీ అధ్యక్షుడు. శ్రీకాంత్ యాదవ్, నాయకులు యాదయ్య ,విజయ్ ,శ్రీరామ్, బుచ్చయ్య, రమేష్,సుధాకర్, విజయ్, అంజి,బచ్చయ్య, పాపయ్య,సంపత్,లింగం,శ్రీశైలం,సాయి,సుల్తాన్,వెంకటయ్య,తిరుపతి, బీ.ఆర్.ఎస్ శ్రేణులు, యువకులు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ తోనే అభివృధి సాధ్యం
### బీఆర్ఎస్ హయాం లో అభివృధి సంక్షేమం సూన్యం
### మహేశ్వరం నియోజికవర్గ కాంగ్రెస్ అభ్యర్ది కె ఎల్ ఆర్

తుక్కుగూడ వార్త మిర్రర్ నవంబర్ 15 : మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చనగారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ రెండు పర్యాయాలు గా ప్రజలని మోసం చేశాడని ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని దళితులకు ఇస్తా అన్న మూడు ఏకరాలు, ఇల్లులు లేని నిరు పేదలకు డబల్ బెడ్ రూం అని, యువతకు ఉద్యోగాలు,ఉద్యోగం రానివారికి నిరుద్యోగ భృతి మూడు వేల కలిపిస్తా అని,ముస్లిం లకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్త అని మైనారిటీ సోదరులను మోసం చేశారని గిరిజనులను కూడా మోసం చేశాడని బీసీ బంధు అని చెప్పి బీసీ లను కూడా మోసం చేశాడని ఇంకా ఎన్నాళ్ళు ఇలా పేద ప్రజలను మోసం చేస్తావని ప్రశ్నిచారు.అదే మా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నిరూ పేద కుటుంబాల కోసం రేషన్ షాపు వెలితే తొమ్మిది రకాల నిత్య అవసర వస్తువులు వచ్చేవి ఇప్పుడు అవ్వి అయిన ఇస్తున్నవ కెసిఆర్ మా పేద, మధ్య తరగతి కుటుంబాలు ఎలా బ్రతకాలి అని ప్రేష్ణించారు. అలాంటిది మల్ల మా పేద మధ్య తరగతి కుటుంబాలను ప్రజలను ఎలా ఓటు అడగాలనిపిస్తుంది అని అన్నారు.నేను ముప్పై ఐదు సంవత్సరాలనుండి వ్యాపారాలు చేస్తున్నానని నేను వేల మందికి ఉద్యోగాలు కలిపించానని ఇక్కడే కాదు విదేశాలలో కూడా నా సేవా కార్యక్రమాలు నడుస్తున్నాయని ఇప్పటి వరకు ఎప్పుడు నా మీద ఇలాంటి ఇన్కమ్ ట్యాక్స్ రైడ్ జరగలేదు నేను సేవ చేయడానికి వచ్చాను కానీ దోచుకోవడానికో దాచుకోవడానికో రాలేదని అన్నారు. మా కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మళ్ళీ రేషన్ షాపులో తొమ్మిది రకాల వస్తువులు ఇస్తామని అవ్వీ కూడా సన్న బియ్యం ఇస్తామని రైతు బంధు 15,000 ఇస్తామని,కౌలు రైతులకు కూడా 12,000 రైతు బంధు ఇస్తామని,అలాగే కరెంటు 200 వందల యూనిట్లు ఉచితం గా ఇస్తామని,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం గా ప్రయాణించే వసతి కలిపిస్తామని,గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తామని ఇలాంటి పథకాలు మీకోసం కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చింది అని ఇవి అన్ని గుర్తు పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయయవలిందిగా కోరుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రఘుమారెడ్డి,జానకిరామ్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.



### సికింద్రాబాద్ నియోజకవర్గం డివిజన్ల లో ఎమ్మెల్యే
### పద్మారావు గౌడ్ తో కలిసి ప్రచార పాదయాత్రలో పాల్గొన్న
### గౌడ సంఘం రాష్ట్ర నాయకులు
### పల్లె లక్ష్మణరావు గౌడ్ బద్దం ధనంజయ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసికింద్రాబాద్ నియోజకవర్గంపరిధిలో పలు డివిజన్లలో ఎమ్మెల్యే అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గౌడ్ తీగుళ్ళ కిరణ్ గౌడ్ తో కలిసి పాదయాత్రలో పాల్గొన్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ నాచగోని రాజయ్య గౌడ్ పాదయాత్రలో పాల్గొంటూ ప్రజలను కలుస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను నగర అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ "రాష్ట్రంలో స్కాం లా.! కాంగ్రెస్ కావాలో సంక్షేమ స్కీముల కెసిఆర్ ప్రభుత్వం కావాలో".! ప్రజలు తెలుసుకోవాలని తెలుపుతూ పాదయాత్ర కొనసాగించారు పల్లె లక్ష్మణరావు గౌడ్ బద్దం ధనంజయ గౌడ్ నాచగోని రాజయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు



## కుంభం గెలుపును ఎవరు ఆపలేరు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 15యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలు వివరిస్తూ చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఒకసారి ఆశీర్వదించగలరని కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని ప్రచారం నిర్వహించినారు,ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి పోలేపాక యాదగిరి గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ భువనగిరి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇన్చార్జి ఎలిమినేట్ సురేష్, ఉపాధ్యక్షులు బండారు మహిపాల్ రెడ్డి జింకల మల్లేష్ కనకాచారి ఉప సర్పంచ్ ముత్యాలు.ఎస్సి సెల్ పరశురాం సాయి జింకల నాగరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర సాయి గౌడ్ గణేశు మహేష్, శ్రీకర్ మహేష్ కాశీం జయంతు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



### అవినీతిని బయటికి తీస్తాను ...అవినీతి జరగకుండ చూస్తాను
### మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కె ఎల్ అర్

తుక్కుగూడ వార్త మిర్రర్ నవంబర్ 15 : ఈరోజు తుక్కుగూడ దేవేందర్ నగర్ లొ జరిగిన ఎన్నికల ప్రచారం లో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకుంటు బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తాను - అవినీతి జరుగకుండా చూస్తాను అని ప్రజలకు చెప్పడం జరిగింది.అలాగే ఎన్నికల ప్రచారంలో భాగంగ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ హామీలను ప్రజలకు వివరిస్తు కాంగ్రెస్ పార్టీకి ఓటు వెసి గెలిపించాలని కోరారు



## మునుగోడు బిఆర్ఎస్ పార్టీకి షాక్
### కాంగ్రెస్ లో ఉపందుకున్న చేరికల జోష్!
### మునుగోడు లో కాంగ్రెస్ జెండా ఎగరడం కాయం
### కాంగ్రెస్ సిక్స్ గ్యారంటీలు భేష్
### మునుగోడు ప్రజల నాడి కాంగ్రెస్ వైపే

మునుగోడు, వార్త మిర్రర్బిఆర్ఎస్ పార్టీకి షాక్, కూసుకుంట్ల వైఖరికి నిరసనగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ పులిపలుపుల గ్రామ సర్పంచ్ పందుల మారయ్య ,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంభంపాటి సైదులు, ఏడవ వార్డు సభ్యులు కంభంపాటి మమతా జానయ్య, గోపనబోయిన భానుప్రసాద్ లకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీక్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోటి నారాయణ , సోలిపురం సర్పంచ్ నకిరేటికంటి యాదయ్య , మండల వైస్ ఎంపిపి అనంత వీణ లింగస్వామి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి , మునుగోటి యాదగిరి , మాజీ సర్పంచ్ వెంకటయ్య ,బొడ్డుపల్లి నగేష్ ,యువజన నాయకులు జంగిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## అల్లిపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు అద్వర్యం లో మహిళల అవగాహన కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 15అల్లిపూర్ గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో నిర్వహించినటువంటి వివో మీటింగ్ లో మహిళా సాధికారత బృందం వారూ మహిళలకి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, మహిళలకి మిషన్ శక్తి స్కీం గురించి మహిళా సాధికారత గురించి, 181- సఖీ ,1098 -చైల్డ్ హెల్ప్ లైన్, మరియు వివిధ హెల్ప్ లైన్ ల గురించి వివరించడం జరిగింది ,మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలి అని తెలపడం జరిగింది, 60 సంవత్సరాల దాటిన వయవృద్ధులకు పింఛన్ రాకపోయినా, ఇంట్లో పిల్లలు తల్లిదండ్రులను బాగా చూసుకోకపోయినా ,14567 నెంబర్ కు ఫోన్ చేయాలి అని సూచించారు, వికలాంగుల పింఛన్లు సదరం సర్టిఫికెట్ల కోసం, ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్న 155326 హెల్ప్ లైన్ నెంబర్ కి ఫోన్ చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో బేటి బచావో బేటి పడావో మరియు సుకన్య సమృద్ధి యోజన, బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాల గురించి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, రమేష్ (సి ఎస్ పి) మానస ,బ్యాంక్ మిత్ర మాధవి, రాణా ప్రతాప్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, వి లక్ష్మి, వివో ఎస్, ఎస్ హెచ్ జి మెంబర్స్, మిషన్ కోఆర్డినేటర్ అశ్విని,గౌతమి, హేమశ్రీ పాల్గొనడం జరిగింది.



## అల్లిపూర్ శ్రీరామ్ నగర్ సింగారావుపేట లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 15రాయికల్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి అల్లిపూర్ సంఘ పరిధిలోని అల్లిపూర్, శ్రీరామ్ నగర్, సింగారావుపేట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం రోజు జిల్లా సహకార అధికారి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ ఉపేందర్ రావు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలు తలెత్తుకొని బతకాలంటే కారు గెలవాలి.! కేసీఆర్ సర్కార్ రావాలి

### బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు తలెత్తుకొని బతకాలంటే "కారు గుర్తు గెలవాలి "కెసిఆర్ ప్రభుత్వం రావాలి "అని అన్నారు ర్యాకల శ్రీనివాస్ బడుగు బలహీన వర్గాల పిల్లలు కు "విద్య "వైద్యం" ఉపాధి "కల్పన కావాలంటే గ్రామాలకు "సంక్షేమం "అభివృద్ధి" అన్ని అందాలన్నా కెసిఆర్ ప్రభుత్వమే రావాలని తెలిపారు బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ అబద్ధాలతో ఆరు గ్యారెంటీలతో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకుల్ని నమ్మొద్దని తెలిపారు మన రాష్ట్రం భవిష్యత్తుని మన పిల్లల భవిష్యత్తుని ఢిల్లీ చేతుల్లో పెట్టవద్దని అన్నారు మన భవిష్యత్తుని మన రాష్ట్రాన్ని మన చేతుల్లో ఉంచుకుందామా అనేది నీ చేతుల్లో ఉందని తెలిపారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్



## బిజెపి లో చేరిన పుల్లాయిగూడెం గ్రామ యువకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 15 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని పుల్లాయగూడెం గ్రామానికి చెందిన యువకులు నరేంద్ర మోడీ పథకాలకు ఆకర్షితులై ఆలేరు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ మరియు అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డిల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో గుండు జ్ఞానేశ్వర్ సతీష్, తండ ఉపేందర్, నర్రాముల మహేష్, పోతారబోయిన సూర్య,తండ నవీన్,తండ ఉదయ్ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నర్రాల రామలింగయ్య, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గుర్రం చైతన్య, జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య గౌడ్,మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎడ్ల అనిత సత్తిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పిక్క పరశురాములు,చామకూర చిత్రలేఖ, వై అలివేల,బి వరలక్ష్మి,లోడి పుష్ప,డి శైలజ తదితరులు పాల్గొన్నారు.



## ఆకస్మిక మరణించిన మరిపడిగ బిఆర్ఎస్ యూత్ నాయకుడి మృతదేహానికి నివాళులు

### అర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 15 : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకుడు ప్రశాంత్ అకస్మాత్తుగా మరణించాడు. మరణించిన ప్రశాంత్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్.వీరితోపాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించిన ఫైనాన్స్ మేనేజర్ మధు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 15 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల పరిషత్ ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం రోజు రికార్డ్స్ పరిశీలిస్తున్న జిల్లా ఫైనాన్స్ మేనేజర్ మధు.ఉపాధి హామీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ బత్తిని శ్రావణ్ కుమార్ గౌడ్, టీఏలు మల్లేష్, శ్రీశైలం, నిర్మల, ఆత్మకూరు పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్, బిల్లు కలెక్టర్ సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ ట్రాక్టర్ పైన బీర్ల ఐలయ్య ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 15 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తుక్కాపూర్ గ్రామంలో బుధవారం రోజున ప్రచారానికి వచ్చిన బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు.ట్రాక్టర్ పై ఎక్కి ప్రజలకు అభివాదం చేశారు.కాంగ్రెస్ పార్టీ వస్తేనే రైతులు బాగుపడుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పీటీసీ కోడిత్యాల నరెందర్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, తుక్కాపురం సర్పంచ్ దయ్యాల రాజు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు(ఎం)మండలంలోని నర్సరీలను తనిఖీ చేసిన ఫైనాన్స్ మేనేజర్ మధు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 15 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో బుధవారం రోజు జిల్లా ఫైనాన్స్ మేనేజర్ మధు పల్లెర్ల, లింగరాజుపల్లి, తిమ్మాపురం,ఆత్మకూరు(ఎం) గ్రామాల్లోని నర్సరీలను తనిఖీ చేశారు. అనంతరం వారు పలు సూచనలు, సలహాలు తెలియపరచారు. సంతృప్తి వ్యక్తం చేశారు. తిమ్మాపురం గ్రామ సర్పంచ్ కోమిరెల్లి రాంరెడ్డి ఫైనాన్స్ మేనేజర్ ని నర్సరీకి సంబంధించిన సమాచారం అడిగి తెలుసుకున్నారు.వీరివెంటా ఉపాధి హామీ ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్, టిఏలు, ఏగు మల్లేశం యాదవ్, దంతూరి శ్రీశైలం గౌడ్,డి నిర్మల, ఉపాధి హామీ కంప్యూటర్ ఆపరేటర్ బత్తిని శ్రావణ్ కుమార్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు ఈ నరేష్, కోల మచ్చేందర్, ఉక్కుర్తి రమేష్ ,తుమ్మల ఆనంద్ కుమార్,ఏఫ్ఏలు గుర్రం సురేష్, బూషిపాక కిష్టయ్య, నోముల రవిందర్ రెడ్డి,వెల్మకన్నె సత్యనారాయణ, ఆయాగ్రామ పంచాయతీల సిబ్బంది, కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్,ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ సుదర్శన్, ఆయాగ్రామాల ఉపాధి హామీ కూలీలు కోల సుజాత, కోమిరెల్లి సావిత్ర, ఉన్నారు.




## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి పెద్ద ఎత్తున మద్దతు ప్రకటించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్

ఎల్బీనగర్ 15 నవంబర్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ , శ్రీ మల్లికార్జున భక్త సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దగౌని సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డికి భారీ ఎత్తున తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. బుధవారంఏమ్ ఇ రెడ్డి ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బి ఆర్ ఎస్ ఎల్బీనగర్ ఇన్చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి శ్రీ మల్లికార్జున భక్త సమాజం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దతుగా శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో స్వాములు అందరూ సుధీర్ రెడ్డి కి మద్దతు పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ యువ నాయకుడు సతీష్ గౌడ్ తనకు సంపూర్ణ మద్దతు తెలపడం అభినందనీయమని వారికి తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని గుర్తు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ ఇన్చార్జి ముద్దా గౌని రామ్మోహన్ గౌడ్ నేతృత్వంలో మూడోసారి విజయం సాధించి కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. శ్రీ మల్లికార్జున భక్త సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దగౌని సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే గా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల రాష్ట్ర ప్రజలు ఎల్బీనగర్ ప్రజలు టిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. తాను 12 ఏళ్ల తర్వాత ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డిని రామ్మోహన్ గౌడ్ సమక్షంలో కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందని సతీష్ గౌడు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో దేవేందర్, గిరి ,సురేందర్, అంజి, విష్ణు, నరేందర్ ,జగన్ స్వాములు పాల్గొన్నారు.



## కరీంనగర్ బిఆర్ఎస్ కు చెందిన పలువురు నాయకులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

### నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి

కరీంనగర్, వార్త మిర్రర్:కరీంనగర్ నగరానికి చెందినబి ఆర్ఎస్ ముఖ్య నాయకులు కోడూరి రవీందర్ గౌడ్ మాజీ కార్పొరేటర్,రాష్ట్ర యువజన నాయకుడు మాజీ కార్పొరేటర్ కట్ల విద్య, కట్ల సతీష్, ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పు రవీందర్ సీనియర్ తెలంగాణ ఉద్యమకారులు మైపాల్ రెడ్డి, జంగల పల్లి కుమార్,శ్యాంసుందర్, టిఆర్ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు హమీద్, వాహద్,వాడే వెంకటరెడ్డి, మహిళా నాయకురాలు మల్లికార్జున శైలజ, మేకల మాధవి, భార్గవి ఘర్షకుర్తి ఉమారాణి, నిజాముద్దీన్ అఫ్జల్, వరాల రాంరెడ్డి, వెంకట్, చిట్టిబాబు, తిరుమలేశు పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి సమక్షంలో కామారెడ్డిలో చేరడం జరిగింది.



## సింగిల్ విండో వైస్ చైర్మన్ సైదులు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ12 వ వార్డు లో సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు ప్రచారం నిర్వహించడం జరిగింది.కారు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో చిరుమర్తి లింగయ్య గెలిపించి కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఓట్లు అభ్యర్థన చేయడం జరిగిందినకిరేకల్ గడ్డమీద గులాబీ జెండా ఎగరవేయాలి అని ,మన వార్డు నుండి అధిక మెజారిటీ ఇవ్వాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మారగొని రమేష్,జిట్టా శేఖర్, బోలుగురి సైదులు,గఫ్ఫార్ ఖాన్,సాగర్ల పవన్,ఆవుల ఆనంద్,సుంచు సైదులు,సుంచు శ్రీను,అశోక్ రెడ్డి,నీల వేణు, సాగర్ల లింగస్వామి,నజీర్, జిట్టా దశరథ,నాగరాజు, పవన్,సత్యనారాయణ,ధర్మయ్య, బిక్షం,నర్సింహ చారి, కానుకుర్తి శ్రీను,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసిన దైద రవిందర్

నకిరేకల్ వార్తా మిర్రర్:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్యాంపైనర్ భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ లోని వారి నివాసంలో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవిందర్ మర్యాదపూర్వకంగా కలిసి, రానున్న ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపుకై అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలునకిరేకల్ మండలం తాటికల్ పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ దోసాపాటివెంకటనారాయణ నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## ఫుల్ జోష్ తో ముత్తిరెడ్డిగూడెంచాడ గ్రామాల్లో బీర్ల ఐలయ్య ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 15 : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం,చాడా గ్రామాల్లో భారీ జన సముహం మధ్య కొనసాగిన బీర్ల ఐలయ్య ప్రచారం.ఈ ప్రచారంలో వాడవాడలా, గుమ్మగుమ్మం ఎక్కుతూ దిగుతూ చెయ్యి గుర్తుకు ఓటువేసి బీర్ల ఐలయ్యని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లాముల సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు పచ్చిమట్ల మదార్ గౌడ్,శర్మపంతులు, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.




## చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో చేరికలు

రామన్న పేట వార్త మిర్రర్:రామన్న పేట మండలం తుమ్మలగుడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వార్డు సభ్యులు ఈ రోజు నకిరేకల్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో 50 మంది బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీలో చేరిన వారిలో ఈర్ల పల్లి రజిత రమేష్ 10వ వార్డు సభ్యులు,మండల అనిత జానయ్య 4వ వార్డు సభ్యులు, బోదాసు పెద్ది రాజు 11వ వార్డు సభ్యులు,పల్లపు శ్రీనివాస్,శివరాత్రి లక్ష్మణ్, బోదాసు ప్రసాద్,కుంచం శ్రీను,వరికుప్పల శ్రీకాంత్,బోధాసు సంతోష్,పల్లపు మహేష్, బోదాసు దేవేందర్,బోధాస్ వెంకటేష్,బోదాస్ ఎల్లయ్య తదితరులు ఉన్నారు



## తంగడపల్లి 47 బూత్ లో జోరుగా కొనసాగుతున్న బిఆర్ఎస్ ప్రచార కార్యక్రమం

చౌటుప్పల్, వార్త మిర్రర్:చౌటుప్పల్ మున్సిపల్ తంగడపల్లి 47వ బూతు లో 6 వ వార్డ్ అధ్యక్షులు రావుల ముత్యాలు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమం జోరుగా కొనసాగుతుంది. మునుగోడు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడప గడప ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మునుగోడు అభివృద్ధి చెందాలంటే అది కేవలం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో సాధ్యమని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావుల లింగస్వామి, కేతరాజు బాలకృష్ణ, సాగర్, నిమ్మల అచ్చయ్య, కేతరాజు శేఖర్, ఎండి అస్లాం ఖాన్, శేఖర్, నాగ మంగేష్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## 20న నకిరేకల్ లో సీఎం కెసిఆర్ సభ సభా స్థలాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ వార్తా మిర్రర్:బీఆర్ఎస్ అధినేత,సీఎం కెసిఆర్ ఈ నెల 20న నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో పర్యటించనున్నారు ప్రజా ఆశీర్వాద సభలో కెసిఆర్ పాల్గొననున్నారు అందుకోసం నకిరేకల్ మూసి రోడ్ లో సభ స్థలంతో పాటు పార్కింగ్ ఇతర సౌకర్యాల కోసం విశాలమైన ప్రదేశాన్ని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు



## నరేంద్ర మోడీ అవకాశం ఇచ్చిన మీ ఇంటి ఆడబిడ్డను గెలిపించండి కేంద్రం పంపిన నిధులను పూర్తిగా వినియోగించుకోవాలి బీర్పూర్ మండలంలో బిజెపిలోకి భారీగా చేరికలు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగా శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్/బీర్పూర్ ప్రతినిధి నవంబర్ 15 బీర్పూర్ మండలంలోని నర్సింహులపల్లి, కందేనుకుంటా, రేకులపెల్లి, కోల్వాయి, చిన్న కోల్వాయి, కోమన్ పెల్లి,దొంకేశ్వరం,ఇంద్ర నగర్ గ్రామాలలో గడప గడపకు బిజెపి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ పార్టీ, కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగా శ్రావణి. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ...రోళ్ళవాగు పేరుతో కోట్లాను కోట్ల రూపాయల ప్రజా సొమ్మును తమ కార్యకర్తలకు( బిఆర్ఎస్ కాంట్రాక్టర్లకు) ముట్ట చెప్పిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అని విమర్శించారు.కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లు రేకులపెల్లి, రంగసాగర్, లిఫ్ట్ ఇరిగేషన్ అంటూ ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకున్నారని, చెప్పిన హామీలను నెరవేర్చడం చేతన కాక ఈరోజు కొత్త మాయ మాటలతో మరోసారి మోసం చేయడానికి బయలుదేరారు అని విమర్శించారు నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ఆయా గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధుల గూర్చి ప్రజలకు వివరించి, మన నరేంద్ర మోడీ పంపిన కేంద్ర నిధులను పూర్తిగా వినియోగించుకోవాలి అంటే నరేంద్ర మోడీ అవకాశం ఇచ్చిన మీ ఇంటి ఆడబిడ్డని గెలిపించాలని కోరడం జరిగింది.బీర్పూర్ మండలం నర్సింలపల్లె గ్రామానికి చెందిన 30 మంది యువకులు భారత ప్రధాని నరేంద్రమోడి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గోస్కుల రాకేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ లో చేరగా వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.బోగశ్రావణి...కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు మ్యాడ జనార్దన్,మండల బీజేపీ ఉపాధ్యక్షులు గోస్కుల రాకేష్,సముద్రాల రాజశేఖర్,తిరుపతి, ప్రధాన కార్యదర్శులు ఆడెపు రమేష్ ,జలంధర్ జిల్లా కార్యవర్గ సభ్యులు భుట్ల మార్కండేయ,ఓబీసీ మండల మోర్చా అధ్యక్షులు బసవరాజుల సంతోష్,భుత్ అధ్యక్షులు చుంచు శంకర్,ప్రతాప్,నగరాజ్,లక్ష్మణ్,సబ్బ దేవరజం,మల్లేశం మరియు పెద్ద ఎత్తున మహిళలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు,



## కాంగ్రెస్ నుండి బీ ఆర్ ఏస్ లోకి భారీగా చేరికలు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 15యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వలిగొండ ప్రొద్దుటూరు నాతాళ్ళగూడెం మాందాపురం వెల్వర్తి గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు మునుకుంట్ల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో 150 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాజీనామా చేసి బీఆర్ఎస్ లోకి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళశేఖర్ రెడ్డి సమక్షంలో చేరారు,వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, వారు మాట్లాడుతు పైళ్ళశేఖర్ రెడ్డి చేసే అభివృద్ధిని చూసి పార్టీలో చేరడం జరిగిందని వారన్నారు, రాబోయే రోజుల్లో భువనగిరి నియోజకవర్గం మరింత అభివృద్ధిలో నడిపిస్తారని నమ్మకంతో పార్టీలో చేరడం జరిగింది అని అన్నారు,వీరే కాకుండా రేపో మాపో మరి కొంతమంది నాయకులు కార్యకర్తలు బీ ఆర్ ఎస్లో చేరే అవకాశం ఉందని వారన్నారు,ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాలకు న్యాయం సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్,వార్త మిర్రర్ నవంబర్ 15... బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలే తనను గెలిపిస్తాయని సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. తార్నాక డివిజన్ లో ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆయన పాదయాత్రకు బ్రహ్మరథం పడుతూ ఘనంగా స్వాగతం పలికినట్లు అభ్యర్థి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ ఎస్ పాలన పై ప్రజలు విసుగెత్తారని,సికింద్రాబాద్ ప్రజలు కాంగ్రెస పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు. దళిత బందు, బీసీ బందు పేరుతో ప్రజలను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ లో ఎక్కడికి వెళ్ళినా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని ప్రజలు చెబుతున్నారని చెప్పారు.బీఆర్ఎస్ పార్టీ పాలన పై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం లో ఏ బస్తీకి వెళ్ళినా సమస్య లు పేరుక పోయాయని,తాను గెలిచాక నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో కి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేవని, కాంగ్రెస ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్ ,వహీద్, జయరాజు, అనిల్, అమర్నాథ్ గౌడ్, గంటా రాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం మైనారిటీలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఎ. ముఖీమ్

మెట్ పల్లి వార్త మిర్రర్ నవంబర్ 15: రాష్ట్రంలో బిజెపి,బిఆర్ఎస్, ఏఐఎంఐఎం పార్టీలు లోపాయికార ఒప్పందం చేసుకొని ఎన్నికల బరిలోకి దిగాయని ఈ మూడు పార్టీలు ఒకటేనని ముస్లిం మైనార్టీలను మోసం చేసిన ఈ పార్టీలను బొంద పెట్టి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించవలసినదిగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎంఎ ముఖీమ్ కోరారు. ముస్లిం రిజర్వేషన్ లు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తేనే సాధ్యమవుతాయని అయన అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మైనార్టీ నాయకులు సలీం, ఖలీం ఖాన్, దులూరు చాంద్,అజహార్ లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య



బచ్చన్నపేట వార్త మిర్రర్ నవంబర్ 15: చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బచ్చన్నపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బచ్చన్నపేట ఎస్సై కంకాల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నారాయణపురం గ్రామ శివారులోని దుర్గమ్మ గుడి వెనకాల ఉన్న ఎడ్ల లింగారెడ్డి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకొని యువకుడు మృతి చెందాడని ఫోటోలు సామాజిక మాధ్యమాలలో రావడంతో మృతుని బాబాయ్ వద్ది ఎల్లయ్య గుర్తించినట్టు తెలిపారు.మృతుడు గోపాల్ నగర్ గ్రామానికి చెందిన వద్ది దుర్గేష్ తండ్రి:బాలయ్య వయస్సు:22 సంవత్సరాలు గా గుర్తించినట్టు తెలిపారు.మృతుడు ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని 14-11-2023(మంగళవారం) రోజు రాత్రి 9 గంటలకు బయటికి వెళ్లి వస్తానని ద్విచక్ర వాహనంపై వెళ్లిన దుర్గేష్ ఇంటికి రాలేదని మరునాడు తెల్లవారుజామున చెట్టుకు ఉరి వేసుకుని కనిపించినట్టు కుటుంబ సభ్యులు వెల్లడించారని ఎస్ఐ తెలిపారు. మృతుని తల్లి వద్ది భాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.



## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి.... విద్యార్థుల రాజకీయ పార్టీ (విఆర్ పి) 60 స్థానాల్లో పోటీ .... అధ్యక్షుడు సునీల్ యెచ్చు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 15... విద్యార్థులతో పాటు పేద ప్రజల సమస్యల పరిష్కారానికి తాము రాష్ట్రంలో 60 చోట్ల పోటీ చేస్తున్నట్లు విద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సునీల్ యెచ్చు పేర్కొన్నారు.ఈ మేరకు ఆయన విఆర్ పి తో పోటీ చేస్తున్న అభ్యర్థులతో కలిసి ఓయూ లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 60 స్థానాల్లో పోటీ చేస్తున్నామన్నారు. నిరుద్యోగులను బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తీవ్రమైన అన్యాయం చేశాయని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని విద్యార్థి నిరుద్యోగ విద్యార్థి లోకాన్ని, ప్రజలను కోరారు.నిరుద్యోగుల ఎన్నికల గుర్తు క్రికెట్ బ్యాట్ అని రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులు అందరం ఏకమై 60 మంది 60 నియోజకవర్గాల్లో పోటీ చేయడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులను మోసం చేసినబిఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెబుతామని కాంగ్రెస్ ను ఖతంచేస్తామన్నారు.విద్యార్థుల రాజకీయ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చి రెండు లక్షల 60 వేల ఉద్యోగాలకు మొదటిగా నోటిఫికేషన్ రిలీజ్ చేసుకుంటామన్నారు.నిరుద్యోగుల ఓట్లు నిరుద్యోగులకే వేసుకుంటామని,నిరుద్యోగుల కొరకు ఏ ఒక్క ఇతర పార్టీలు పని చేయాల్సిన అవసరం లేదన్నారు. మా అమ్మ, నాన్న, అక్క,చెల్లి,తమ్ముడు ఓట్లు మాకే వేయించుకుని అసెంబ్లీ లో అడుగు పెట్టి అమరవీరుల ఆశయాలు సాధించుకుని తీరుతామని పేర్కొన్నారు.నిరుద్యోగులు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా అన్నదాతల ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా మలిచేందుకు ఈ యొక్క విద్యార్థుల రాజకీయ పార్టీ పని చేస్తుందని మా పురిటిగడ్డ అయినా ఉస్మానియా గడ్డ మీద ప్రమాణం చేస్తూ మేమందరం ఎన్నికల బరిలో నిలుస్తున్నామని అందరినీ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సునీల్ యెచ్చు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుకమలాకర్,అనిల్, చౌదరి గారి సాత్విక రెడ్డి,మిత్ర ,సౌమ్య ,మన్మోహన్ తమ్మెర, సత్య తర్వాత సురేందర్ రెడ్డి, వినయ్, అనికేత్, వినయ్ గౌడ్ ,నందు,తిరుపతి ,ఆదాం,నవీన్ బాబు పాక, మిగిలిన అన్ని నియోజకవర్గాల అభ్యర్థులు పాల్గొన్నారు.



## పాటిమట్ల గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకై ఇంటింటి ప్రచారం

వార్త మిర్రర్ మోత్కూర్ నవంబర్ 15మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి గుడిలో పూజ చేసి ఎన్నికల ప్రచారంలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం సంక్షేమ పథకాల గురించి వివరించటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మి నరసింహ రెడ్డి,సర్పంచ్ దండేబోయిన మల్లేష్,గ్రామ శాఖ అధ్యక్షులు బండి రాజు,మండల ప్రధాన కార్యదర్శి గిరాగాని శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షులు గణగాని రాజేష్,గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గనగాని యాదగిరి,బండ స్వరూప,రచ్చ సాగర్ రెడ్డి,బండ వెంకట్ రెడ్డి,ధండెబోయిన మధు,మోగులగాని వెంకటేష్,రాచకొండ సుధాకర్ ,కురిమేటి సైదులు,మోతే రాధకిషన్,బండ రాంరెడ్డి, కురిమేటి రాజు,దొండ సత్తయ్య,దొండ దశరథ,బూడిద నర్సయ్య,కురిమెటి అంజయ్య ,చింత పరుశారం,దొండ రాజు,సలీం,రాచకొండ మల్లేష్,దొండ వెంకన్న,కరునసాగర్ పాల్గొన్నారు.





## ఇబ్రహీంపట్నం మండలం పలు గ్రామాల్లో కారు ప్రచారజోరు గడప గడపకు ఎమ్మెల్యే మంచిరెడ్డి ఎన్నికల ప్రచారం అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు అభివృద్ధి చేసాను ఆశీర్వదించండి ఏమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 15 ఇబ్రహీంపట్నం మండలంలోని తులేకలాన్, కప్పపహడ్,తుర్క గూడ, చర్ల పటేల్ గూడా కర్ణం గూడ,పోచారం, ఎలిమినేడు, గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఏమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి. పార్టీ శ్రేణులతో అట్టహాసంగా గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ చేసిన అభివృద్ధిని తెలుపుతూ టిఆర్ఎస్ రూపొందించిన మేనిఫెస్టో వివరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30 న జరిగే పోలింగ్ లో కారు గుర్తు కు ఓటేసి అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. ఇబ్రహీంపట్నం లో మూడు సార్లు ఓడిపోయిన మల్ రెడ్డి రంగారెడ్డి నాల్గవ సారి కూడా తన చేతిలో ఓడిపోవడం ఖాయమని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని గతంలో నేను గ్రామంలో పర్యటించినప్పుడు మహిళలు ఖాళీ బిందెలతో దర్శనమిచ్చేవారని నేడు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సమస్య పూర్తిగా తొలగిపోయిందని, ఉచిత నీరు గ్రామాల్లో అందిస్తున్నామని అన్నారు. ఎమ్ కేఆర్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించాలని యువత తాము ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారానే ఉద్యోగాలు సంపాదించామని చెప్పుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి నెలకు 3000 తాము అధికారంలోకి రాగానే ఇస్తామని, మహిళలకు 400కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామీణ రోడ్లకు మహార్దశ ఏర్పడిందని గ్రామాల రూపురేఖలే మారిపోయాయని ఈ సందర్భంగా తెలిపారు. ఆయా గ్రామాలలో వివిధ పార్టీల నుండి పెదతుండ్ల గ్రామానికి చెందిన సిపిఎం నాయకుడు వలబోతు వలవోతు నరసింహ్మా, తుర్కగూడ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మద్దెల యాదయ్య, యాచారం మండలం మాల్ గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంచిరెడ్డి సమక్షంలో చేరగా పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి, ఎంపిపి కృపేష్ ,సర్పంచ్ లు చిలుకల యాదగిరి, సామల హంసమ్మ,కత్తుల పవిత్ర కుమార్,గీతా రాంరెడ్డి, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరములు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గ రాములు,విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీష్, బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మానకొండూర్ బ్లాక్ 2 ఉపాధ్యక్షునిగా లింగాల శ్రీనివాస్ నియామకం

వార్త మిర్రర్ సిద్దిపేట జియా ప్రతినిధి నవంబర్ 16సిద్దిపేట జిల్లా మానకొండూర్ నియోజక వర్గంలోని బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన లింగాల శ్రీనివాస్ కి బుధవారం రోజున బ్లాక్ 2 ఉపాధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించిన డా.కవ్వంపల్లి సత్యనారాయణ.అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ నియమాలకు కట్టుబడి పార్టీ ప్రతిష్టతను పెంపొందించాలని గెలుపే లక్ష్యముగా పనిచేయాలని తెలిపారు. అనంతరం లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ నా యొక్క నియామకానికి సహకరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,బెజ్జంకి మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,మండల కమిటీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు,గ్రామాల అధ్యక్షులకు,సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు సి విజిల్ యాప్ కలిగి ఉండాలి

### 80 సంవత్సరాలు పైబడిన వయవృద్ధులకు, దివ్యాంగులకు ఓటు హక్కు వినియోగించేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 15(వార్త మిర్రర్):ఎన్నికల ఉల్లంఘన మరింత పటిష్టంగా అమలు చేసేందుకు ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ప్రతి ఒక్కరు సి విజిల్ యాప్ కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలు నందు 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు, దివ్యాగులకు ఇంటి నుండి ఓటుహక్కు వినియోగం, ఓటరు స్లిప్పులు పంపిణి, సి విజిల్ యాప్ డౌన్లోడ్, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి విజిల్ యాప్ను బూతుస్థాయి అధికారులు, పార్టీల ఏజెంట్లు తప్పని సరిగా డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా సి విజిల్ యాప్లో ఉల్లంఘనలపై ఏ విధంగా పిర్యాదు చేయాలో పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల సంఘం 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడుతూ మంచానికి పరిమితమైన వ్యక్తులకు ఫారం 12 డి ద్వారా ఇంటి నుండే ఓటుహక్కు వినియోగానికి అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ కేటగిరికి చెందిన వ్యక్తులు ఓటుహక్కు వినియోగం సమాచారాన్ని ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ద్వారా పోటీచేయు అభ్యర్థులకు ముందస్తు సమాచారాన్ని అందించనున్నట్లు చెప్పారు. ఓటరు ఇంటికెళ్లు సందర్భంలో పార్టీల ఏజెంట్లును సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఎన్నికల్లో విధులు నిర్వహించు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫెసిలిటి కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని చెప్పారు. మద్యం పంపిణీ చేసే అవకాశం ఉన్నందున నియంత్రణకు చర్యలు చేపట్టాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు చేసిన సూచనలు ప్రకారం మరింత కట్టుదిట్టమైన పటిష్ట పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు స్లిప్పులు పంపిణీ కార్యక్రమాన్ని బూతుస్థాయి అధికారులు ద్వారా పంపిణీ చేయాలని చెప్పారు. బూతుస్థాయి అధికారులు పంపిణీ చేసిన ఓటరు స్లిప్పులతో ఎన్నికల సంఘం సూచించిన 15 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని చెప్పారు. ఓటర్లు ఓటరు స్లిప్పులను జాగ్రత్తగా బద్రపరచుకోవాలని చెప్పారు. ఓటుహక్కు వినియోగానికి పోలింగ్ కేంద్రానికి వచ్చు సందర్భంలో పోలింగ్ కేంద్రం, క్రమ సంఖ్య పరిశీలన సులభమవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు అలీం, కుసుమకుమారి, రాజకీయ పార్టీల బిఎస్పి నుండి జె ఆనందరావు, బిజెపి నుండి లక్ష్మణ్ అగర్వాల్, సిపిఐ నుండి సలిగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ గెలుపు కోసం మాణికేశ్వరి నగర్ లో విస్తృత ప్రచారం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 15.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువత మాణికేశ్వరి నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ గెలుపు కోసం బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వరికుప్పల రవి, ఆకుల శ్రీనివాస్, బోదాస్ నర్సింహ, పి.శంకర్, కుమార్, లింగా, ఆర్.సతీష్ తోపాటు పలువురు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన మేనిఫెస్టోను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే బస్తీ సమస్యలు తీరుతాయని పేర్కొంటూ వారు మాణికేశ్వరుని బస్తీలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు.





## భువనగిరి మండలంలో పైళ్ళ శేఖర్ రెడ్డి రోడ్ షో ఫుల్ సక్సెస్ బిఆర్ఎస్ శ్రేణుల్లో ఫుల్ జోష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గంలో పైల్ల శేఖర్ రెడ్డి భువనగిరి మండలంలోని అనాజిపురం పచ్చళ్ళ బోడు తండాలో బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి ప్రచారం నిర్వహించినారు గ్రామ గ్రామాన పైల్ల శేఖర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన గ్రామాలు అభివృద్ధి సంక్షేమానికి మద్దతుగా ఉన్నామంటూ కారు గుర్తుకు ఓటు వేసి పైళ్ళ శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని గ్రామ ప్రజల సంకేతాలు.! బిఆర్ఎస్ శ్రేణుల్లో ఫుల్ జోష్ తో ఆటపాటలతో ప్రచారం నిర్వహించారు భువనగిరి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం పాండు భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి జడ్పిటిసి సుబ్బారు బీరు మల్లయ్య వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ అధికం లక్ష్మీనారాయణ గౌడ్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి మండలంలో గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పైళ్ళ శేఖర్ రెడ్డి ప్రచారంలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## అమనగల్లు మున్సిపాలిటీ ఐదో వార్డ్ లో ఇంటింటికీ ప్రచారం

### తెలంగాణ అభివృద్ధిని చూసి ఓటు వేయండి

### వార్డు కంటెస్టెంట్ కౌన్సిలర్ జంతుక అలివేలు కిరణ్

ఆమనగల్లు వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 15బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ ఐదవ వార్డు నవచైతన్య కాలనీ లో కల్వకుర్తి టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుర్క జయపాల్ యాదవ్ ఇంటింటికి ప్రచారంలో వారి కుమార్తెలతో కలిసి కేసీఆర్ అమలు చేసినటువంటి పథకాలను ప్రభుత్వం ఎలా ఇస్తుందో తెలియని వాళ్లకు వివరించారు.ఎమ్మెల్యే మా పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయని కొన్ని ఆడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్తెలు సంగీత, వాణి, జ్యోతి, మున్సిపాలిటీ అధ్యక్షుడు డా.పత్య నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, కాంటెస్టడ్ కౌన్సిలర్ జంతుక అలివేలు కిరణ్ ,ఉప్పల రాములు, కోటశ్రీను,దేరంగుల వెంకటేష్, రమేష్ నాయక్ ,లండం యాదయ్య, వడ్డెమోని శివకుమార్,చలిచీమల సతీష్,ఏనుమల్ల రమేష్, సాయులు, మైసయ్య, వెంకటయ్య, రాములు,యాదయ్య జంతుక శివ,ఏకుల కార్తీక్,గణేష్, కృష్ణ,వినయ్, రాఘవేందర్,శ్రీరామ్ భరత్,చింటూ,శివ,శేఖర్, పురుషోత్తం, దేవేందర్, మహేష్, పాల్గొన్నారు



## అబ్దుల్లాపూర్మెట్ మండలంలో కమలం పార్టీ అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ప్రచార జోరు

### దయానంద్ కు అడుగడుగునా ప్రజల నీరాజనాలు

### ఆశీర్వదించండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 15 ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ బుధవారం అబ్దుల్లాపూర్మెట్ మండలంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి పార్టీ కార్యాలయాల్ని ప్రారంభించారు. ప్రచార యాత్ర గువ్వలేటి గ్రామం నుండి మొదలై చిన్నరావిరాల, బండరావిరాల, బాచారం, గౌరెల్లి, తిమ్మాయిగూడ, కుత్బుల్లాపూర్, తారామతిపేట, సద్దుపెల్లి, బలిజగూడా, కవాడిపెల్లి, అబ్దుల్లాపూర్ మెట్టు గ్రామాల గుండా కొనసాగింది. ప్రతి గ్రామంలో జనం దయానంద్ గౌడ్ కు ఆయా గ్రామాల ప్రజలు అడుగడుగునా పూలు వెదజల్లుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు మాట్లాడుతూ ఇదే ప్రాంతంలో 420 రోజులు ధర్నా చేసినం. 1050 ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయని, బండరావిరాల భూనిర్వాసితులకు న్యాయం జరగాలని పోరాటం చేస్తే రైతుల్ని జైల్లో పెట్టారు. 209 మందికి చెక్కులివ్వమని కొట్లాడితే ఎన్నికల ముందు ఇద్దరికిచ్చి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది బీఆరెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. ఇక్కడ స్టోన్ డస్ట్ మాఫియా రాజ్యమేలుతోందని, ప్రజల ప్రాణాలతో చేలాగాటమాడుతోందని అన్నారు. 2006 నుండి ఐదువందల మందికి ఇల్లు ఇస్తామని పేర్లు రాసుకొని ఇప్పుడు స్థానికేతరులకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ ఇక్కడే, మైనింగ్ మాఫియా ఇక్కడే తిష్ట వేసిందని మేము రోగాలతో సతమతమవుతున్నామని, ఇప్పటికే ఈ శ్వాసకోశ సంబంధ రోగాలతో ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.బిజెపి పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్, మహారాష్ట్ర ఎమ్మెల్యే సందీప్ దుర్వే మాట్లాడుతూ బీఆరెస్ పాలనకు అంతిమకాలం సమీపించిందని, తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ ఈ తొమ్మిదేండ్లలో తెలంగాణను బొందలగడ్డ చేశాడని, ఆ బొందల గడ్డలకు ముద్దుగా వైకుంఠధామాలని పేరుపెట్టడమే అభివృద్ధిగా ప్రచారం చేసుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన మొత్తం పైరవీల పాలనేనని, మళ్ళీ మర్చిపోయి కూడా కాంగ్రెస్ కి ఓటు వేయొద్దని, బీఆరెస్, ఎమ్. ఐ. ఎమ్, కాంగ్రెస్ చీకటి మిత్రులని, ఈ దోపిడీ దారులకు ఓటువేస్తే కనీసం ప్రశ్నించే హక్కు కూడా కోల్పోతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులను దారి మళ్లించి బడా కంపెనీలకు కాంట్రాక్టులివ్వడం ద్వారా కమీషన్ల బాగోతానికి తెరలేపాడని అన్నారు.మూసి పరివాహక గ్రామాల్లో దుర్వాసనతో రోగాలు ప్రభాలుతున్నాయని, మూసి ప్రక్షాళన చేస్తానన్న కేసీఆర్ ఫామ్ హౌస్ కట్టున్నాడని ఎద్దేవా చేశారు. మన బిడ్డల భవిష్యత్ బాగుంటాలంటే ఒక్కసారి బిజెపికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, నర్సింహ్మా రెడ్డి, పాపయ్య గౌడ్, వీరస్వామి గౌడ్, రంగ జంగమయ్య, పోరెడ్డి నర్సింహ్మా రెడ్డి, వార్డు మెంబర్ నవీన్, పోలోజు అరుణ్, మహేష్ గౌడ్, రజినీకాంత్, అరుణ్, అశోక్, శ్రీనివాస్, సాయి కిరణ్, అఖిల్, రమాదేవి, మీనాక్షి, సురేఖ, బబ్బారి సాయి, కట్ట సాయి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రచారం మొదలుపెట్టిన బీఎస్పీ నాయకులు

### బీఎస్పీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని గెలుపుకు సహకరించాలి

చిట్యాల వార్తా మిర్రర్:ప్రచారంలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని సాయి బృందావన్ కాలనీ, సాయి ద్వారక పూరి కాలనీ, ఇందిరా నగర్ కాలనీ ముస్లిం మైనార్టీ కాలనీలకు .చెందిన మహిళలను వృద్ధులను నిరుద్యోగులను ఓటు కోసం అభ్యర్థన చేయడం జరిగింది. బీఎస్పీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని ఏనుగు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మీ అందరి ఆశీర్వాదంతో చట్టసభకు పంపియాలని ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు గ్యార శేఖర్, జిట్ట నరసింహరాజు, ఔరండి ప్రశాంత్ అన్ని మల్ల సైదులు, గాదె ఎల్లేష్, సంపత్, మహిళలు పాల్గొన్నారు



## ఎస్ కే బషీర్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరమశించిన బిఆర్ఎస్ నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల పట్టణంలోని 9వ వార్డు నందు ఎస్ కే బషీర్ యొక్క ఆరోగ్యంక్షించడంతో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆదిమల్లయ్య , వార్డు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య,పట్టణ పార్టీ అధ్యక్షులు పోన్నం లక్ష్మయ్య, లారీ%డ% ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగిని బిక్షం రెడ్డి వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకోని ధైర్యం చెప్పడం జరిగింది.



## బీ ఆర్ ఎస్ లో భారిగా చేరికలు, సొంత గూటికి చేరిన అశోక్ ముదిరాజ్, బీఆర్ ఎస్ తీర్ధం పుచ్చుకున్న తెదేపా నేత గడప శ్రీనివాస్, మైనారిటీ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 15... సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీలో చేరికల పరంపర కొనసాగుతోంది. పెద్ద సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన నేతలు బుధవారం డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ సమక్షంలో పార్టీలు చేరారు. తెదేపా సీనియర్ నేతలు అశోక ముదిరాజ్, గడప శ్రీనివాస్ తన సహచరులతో కలిసి బౌద్ధనగర్ లో వేర్వేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పద్మారావు గౌడ్ సమక్ష్యంలో పార్టీలో చేరగా వారికీ ఖండువాలు కప్పి ఆయన స్వాగతం పలికారు. అదే విధంగా బీఆర్ ఎస్ సీనియర్ నేత కలీం ఆద్వర్యంలో స్థానిక మైనారిటీ యువజన సంఘం నేత రెహ్మాన్ తో సహా 75 మంది నాయకులు, కార్యకర్తలు పద్మారావు గౌడ్ సమక్షంలో చేరారు. తమ విధానాల పట్ల ఆసక్తి చూపుతూ చాలా మంది బీ ఆర్ ఎస్ లో చేరేందుకు సిద్దపడుతున్నారని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. వల్లారపు శ్రీనివాస్ ను మద్దతు కోరిన పద్మ రావు గౌడ్ .ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బౌద్ధ నగర్ లో నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా సికింద్రాబాద్ టిడిపి ఇన్చార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ నివాసానికి పద్మ రావు గౌడ్ చేరుకొని తనకు మద్దతు తెలిపాలని విజ్ఞప్తి చేశారు.



## కోరుట్ల పట్టణంలో బిజెపి ఇంటింటి ప్రచారణ

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 15ఈరోజు కోరుట్ల పట్టణంలోని బిజెపి ఇంటింటా ప్రచారంలో భాగంగా పట్టణంలోని 14వ వార్డ్ 142 బూత్ స్థాయి నాయకులు ప్రజలకు బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి వివరిస్తూ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అరవింద్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ కమలం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు దాసరి రాజశేఖర్ జిల్లా కార్యదర్శి పీసరి నరసయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధావేని మహేష్ శక్తి కేంద్ర టౌన్ ఇన్చార్జ్ ముల్క ఆంజనేయులు బూత్ అధ్యక్షులు నేమూరి విజయకుమార్ చింత కింది గోపాల్ గడ్డం రాజశేఖర్ సాయి రేంజర్ల మురళి మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మారాణి కార్యకర్తలు ప్రియాంక లావణ్య సుజాత లత నేమూరి కళ్యాణి పుష్ప పాల్గొన్నారు.



## పులిగిల్లలో బీఆర్ఎస్ నాయకుల బైక్ ర్యాలీ

### పైళ్ళగెలుపు కోసం పాదయాత్ర లో పాల్గొన్న బిఆర్ఎస్ శ్రేణులు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 15యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామ బీఆర్ఎస్ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళశేఖర్ రెడ్డి గెలుపు కోసం పులిగిల్ల గ్రామంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించడం అనంతరం మండల యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించిన, పాదయాత్రలో పాల్గొని తన పాదయాత్రను వలిగొండ నుండి భువనగిరిలోని ఎల్లమ్మ దేవాలయం వరకు కొనసాగించారు,ఈ సందర్భంగా మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ బడుగు బలహీన వర్గాల మధ్యతరగతి కుటుంబాల వారికి చేరువయ్యా యని,భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, అందుకే ప్రతి ఒక్క ఓటరు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేని గెలిపించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి,ఎంపీటీసీ బండారు ఎల్లయ్య,ఉప సర్పంచ్ పైళ్ళ రవీందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ మల్లేష్,బండారు యాదయ్య, బొబ్బల కృష్ణారెడ్డి,నక్కల నరేందర్, మామిడి మోహన్గ్రామ నాయకులు యూత్ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చిరుమర్తి లింగయ్య ప్రచారంలో పాల్గొన్న దూదిమెట్ల బాలరాజు యాదవ్

నకిరేకల్ వార్తా మిర్రర్:నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర షీప్స్ %డ% గోట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ డా.దూదిమెట్ల బాలరాజు యాదవ్ ఈ ప్రచారం బిఆర్ఎస్ పార్టీ నకిరేకల్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ను భారీ మెజార్టీతో గెలిపించాలని చందుపట్ల గ్రామ యాదవ సంఘం నాయకులతో సమావేశం మరియు ఎలక్షన్లు అనుసరించాల్సిన పద్ధతులపై బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు అలాగే బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



## మీ బిడ్డగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటున్న బీర్ల ఐలయ్య "కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న ఉద్యమ నాయకులు"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 15 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని ఆత్మకూరు(ఎం) మండలం తుక్కాపురం,కూరేళ్ళ,పుల్లయిగూడెం, రాఘవపురం, దుప్పేల్లి, నర్సాపురం,లింగరాజుపల్లి,పల్లెర్ల గ్రామాల్లో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు హారతిపట్టి,ఘనంగా స్వాగతం పలికారు.ప్రతి గడపగడపకు వెళ్లి ఆరు గ్యారెంటీలను వివరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకుఓటు వేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ వేస్తే మన భవిష్యత్ మారుతుందని అనుకుంటే కేసీఆర్, సునీత మహేందర్ రెడ్డి,వాళ్ల కుటుంబాలలే అభివృద్ధి చెందయని.వాళ్లు మళ్ళీ తిరిగి డబ్బులతో ఓటు వెపించుకోవాలని చూస్తున్నారని బీర్ల ఐలయ్య మండిపడ్డారు.లికాంగ్రెస్ లోకి కొనసాగుతున్న చేరికల పర్వంలియాదాద్రి భువనగిరి జిల్లా అలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి.అలేరు మండలం కొలనుపాక,నుండి అలేరు పట్టణం బిఅరెస్ పార్టీ ఉద్యమ నాయకురాలు, విజయలక్ష్మి,భవానీ,క్రాంతి నగర్ నుండి ధూడం మధు బిఅరెస్ పార్టీ సెక్రటరీ తో పాటు,మాజీ వార్డు మెంబర్ శ్రీకాంత్,వారితో పాటు యువత.అలేరు ఏడో వార్డు మహిళ,అధ్యక్షురాలు,తెలంగాణ రాష్ట్ర పద్మ శాలి సంఘం మహిళ ఉపాధ్యక్షురాలు.చింత కింది రేణుక వేణు,మందనపల్లి గ్రామం నుండి,శివాలాల్ తాండ,కందిగడ్డ తాండ,యాదగిరిగుట్ట మండలం బహుధుర్ పేట గ్రామం నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ ఎన్నికల్లో బీర్ల ఐలయ్యని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.



## మిర్యాలగూడ రైల్వే ఆదాయం పెంపునకై చర్యలు తీసుకుంటాం

రైల్వే మేనేజర్ కె ఆర్ కె రెడ మిర్యాలగూడ, నవంబర్ 15:-( వార్త మిర్రర్ రైల్వే ఆదాయం పెంపుకు చర్యలు తీసుకుంటున్నామని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కెఆర్ కె రెడ్డి తెలిపారు. బుధవారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్, గూడ్స్ విభాగాలను తనిఖీ చేసిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా, నల్లగొండ జిల్లాలోని సిమెంట్, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లను పరిశీలించారు. బొగ్గు, సిమెంట్, ఆహార ధాన్యాలు రవాణాకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కు అవసరమయ్యే బొగ్గు సకాలంలో రవాణాకు 10.5కీలో మీటర్ రైలు మార్గాన్ని నిర్మించామని, ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ కి రైలు మార్గాన్ని నిర్మించామని తెలిపారు. రోడ్డు మార్గం కంటే రైలు మార్గాన్ని వినియోగించుకోవాలని సూచించామన్నారు. మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ను అమృత్ ఆజాది కింద స్థాయి పెంచే విధంగా ఆధునీకరణ పనులు సాగుతున్నాయని అందులో భాగంగా గూడ్స్ విభాగాలను కూడ ఆధునీకణ చేస్తున్నారన్నారు. ప్లాట్ ఫాం, షెడ్లు, అప్రోచ్ రోడ్డు తాగు నీటి సౌకర్యం, మరుగు దొడ్లు ఏర్పాటు తదితర పనులున్నాయని ఆయన అన్నారు. ప్రతి స్టేషన్ లో ఒకే స్టేషన్ ఒక ఉత్పత్తి స్టాల్స్ ఏర్పాటు చేనేత వస్త్రాలు, హస్తకళల ఉత్పత్తులు విక్రయిస్తున్నారని తెలిపారు. ఆయన వెంట చీఫ్ కమర్షియల్ మేనేజర్ రమేష్ బాబు, సీనియర్ డిసిఎం దినేష్ కుమార్, డిసిఎం కమలాకర్, స్థానిక చీఫ్ గూడ్స్ సూపర్వైజర్ ఎన్. సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## తుర్కపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూన్న బిక్షమయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 15 : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలలోకి తీసుకేళ్ళాలని గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెల్పిచాలని. కారు గుర్తుకు ఓటు వేయమని ఓటరు మహాశయులను అందరంకష్టపడిసునీతనుగెల్పించుకుందామనీముఖ్య నాయకులకు,కార్యకర్తలకు సూచించారు.

# అధికారంలోకి రాగానే ఆసరా పింఛను రైతుబంధు నగదును పెంచుతాం

### కాంగ్రెస్ వస్తే కరంటు ఉండదు...పథకాలు ఉండవు

### సారంగాపూర్ మండలంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం

వార్త మిర్రర్ రాయికల్/సారంగాపూర్ ప్రతినిధి నవంబర్ 15కెసిఆర్ కృషివల్లే ఉచిత విద్య వైద్యం సాధ్యమైంది తాసిల్ వసూలు చేసిన కాంగ్రెస్ గ్యారంటీ హామీలను నమ్మేదెలా అన్ని వర్గాలను వృద్ధులోకి తెచ్చినం...ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ రూ. 200 ఉన్న పెన్షన్ రూ. 2వేలకు లకు పెంచినం.... రూ. 500 ఉన్న వికలాంగుల పెన్షన్ ను 4016 చేసినం రైతులకు రైతుబంధు ద్వారా ఎకరాపు పదివేల రూపాయలను అందిస్తున్నాము.... రానున్న కాలంలో ఆసరా పెన్షన్ 5వేలకు వికలాంగుల పెన్షన్ 6000 కు రైతుబంధు సాయాన్ని 15 వేలకు పెంచుతాము... అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గంలోని సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి, లక్ష్మీదేవి పల్లె, రంగపేట, నాగనూర్, లచ్చక్కపేట, పోచంపేట, పెంబట్ల, కోనాపూర్ గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ మాట్లాడుతూ రైతుల నుండి భూమిశిస్తూ నీటి పన్ను వసూలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ హామీలతో ప్రజలను మోసగించేందుకు ముందుకు వస్తున్నారని, కాంగ్రెస్ నాయకుల మాయలో పడి మోసపోవద్దన్నారు. పదేండ్లలో రాష్ట్రంలోని అన్ని వర్గాలను సీఎం కేసీఆర్ అభివృద్ధి చేశారని, మరో మారు కేసీఆర్ సర్కారు వస్తేనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు రాష్ట్ర ప్రజలకు అందుతాయని, కాంగ్రెస్కు ఓటేస్తే కరంటు ఉండదని, కాలిపోయిన మోటార్లే దిక్కవుతాయన్నారు. రాష్ట్రంలోని బడులు ఆసుపత్రులను బాగు చేసి ఉచిత వైద్యం విద్యను అందిస్తున్నామన్నారు. కేసీఆర్ సర్కారు పేదలకు ఏమీ చేయలేదని కొందరు పెద్దలు మాట్లాడుతున్నారని, ఒక్క సారి పల్లెలు, పట్టణాలకు వెళ్లి ప్రభుత్వాసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాలు, గర్భినీలు బాలింతలు అందుకుంటున్న న్యూట్రిషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు, ఆడబిడ్డల పెండ్లిలకు అందుతున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం, ఆసరా పెన్షన్, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు అందుతున్న పింఛన్, సీసీ రోడ్లు, తారు రోడ్లు, డ్రైనేజీలు, చెరువుల్లో ఉన్న నీరు, 24 గంటల నిరంతర కరంటు, పండుతున్న పంటలు, సర్కారు బడుల్లో మౌళిక వసతులు, ఇంగ్లీష్ మీడియంలో చదువులు, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలు, కార్యక్రమాలను చూసి మాట్లాడాలన్నారు.



కుల సంఘ భవనాల నుండి సర్కారు బడి, ఆలయాల వరకు, పుట్టిన పిల్లల నుండి ఆడబిడ్డల వివాహాల వరకు అన్ని వర్గాల ప్రజలను సమానంగా అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు అందించామన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ. 200 ఉన్న పెన్షన్‌ను తెలంగాణ తెచ్చిన సీఎం కేసీఆర్ స్వరాష్ట్రంలో రూ. 2వేలకు పెంచారని, మరో సారి అధికారంలోకి వస్తే పెన్షన్‌లను రూ. 5వేలకు పెంచుతామని ఆసరా పెన్షన్ వికలాంగులకు పెన్షన్ రైతుబంధు ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పెంచిన తర్వాతనే వచ్చే ప్రభుత్వంలో ఓట్లు అడుగుతామన్నారు. మాది పనిచేస్తున్న ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వారు చేస్తున్న ప్రచారాలను నమ్మి మోసపోవద్దన్నారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ ఇస్తామంటున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరంటు కాదు...కాలిపోయిన వ్యవసాయ విద్యుత్ మోటార్లే మనకు దిక్కవుతాయన్నారు. సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం అమాంతం పెంచి పేదలకు భారం చేశారని, పెంచిన సిలిండర్ ధరలు తగ్గించాలని జిల్లా కేంద్రంలో ధర్నా చేస్తే నా పక్కనే కూసున్న జగిత్యాల మున్సిపల్ చేర్‌పర్సన్ మోడీ డౌన్‌డౌన్ అంటూ నినదించి నేడు బీజేపీ జెండా పట్టుకుని తిరుగుతుందన్నారు. కేంద్రం పెంచిన సిలిండర్ ధరలను కరోనా వల్ల కేసీఆర్ తగ్గించలేకపోయారని, కాని వచ్చే రోజుల్లో సిలిండర్‌ను రూ. 400కే అందిస్తామన్నారు. తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ నియోజకవర్గంలో చేయని పనిలేదు...అభివృద్ధి జరుగని మరో సారి అవకాశం ఇస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి దళితబంధు, బీసీ అందిస్తానన్నారు.



## రాయికల్ మండలంలో గడపగడపకు ప్రచారం చేసిన ఎమ్మెల్యే సతీమణి రాధిక, జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 15జగిత్యాల నియోజకవర్గ%శీ% రాయికల్ మండల%శీ% ఇటిక్యాల గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్ కుమార్ మద్దతుగా ఇంటింటా ప్రభుత్వఅభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ,ఎమ్మెల్యే సతీమణి రాధిక.వారి వెంట సర్పంచ్ లావణ్యవేణు,మండల పార్టీ అధ్యక్షుడు కొల శ్రీనివాస్,ఎంపీపీ సంధ్యారాణిసురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని,గ్రామశాఖ అద్యక్షుడు స్వామి రెడ్డి,ఉప సర్పంచ్ చంద్రశేఖర్,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు రాజేందర్,నారాయణ గౌడ్,సాయ గౌడ్,మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్,నాయిని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్,లత,లక్ష్మి,నాయకులు రఘునాథ్,రవి, వేణు,లక్ష్మణ్ ,కొండయ్య ,చంద్రశేఖర్,లక్ష్మీరాజం,కనకయ్య, లక్ష్మణ్,శ్రీనివాస్, రుక్కుభాయ్, యూత్ అధ్యక్షుడు శేకర్,మరియు గ్రామ వార్డ్ సభ్యులు,యువకులు,కార్యకర్తలు,మహిళలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## అభ్యర్థులు ఈ నెల 19, 23, 28న వ్యయ పరిశీలకులకు ఖర్చులు చూపాలి ఆర్ఓ చెన్నయ్య



మిర్యాలగూడ, నవంబర్ 15 :- ( వార్త మిర్రర్ మిర్యాలగూడ శాసనసభ స్థానానికి పోటీలో ఉన్న అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చులను ఈనెల 19, 23, 28 తేదీలలో కచ్చితంగా చూపాలని మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బి చెన్నయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు అందరూ తమ రోజువారి ఖర్చులను రిజిస్టర్ లో పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. ఆయా తేదీలలో నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ఆర్ఓ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని, కచ్చితంగా ప్రతి అభ్యర్థి ఆయా తారీకులలో ఉదయం11:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తమ ఖర్చు వివరాలతో కూడిన రిజిస్టర్ లతో సహా హాజరుకావాలని కోరారు. హాజరు కాని వారిపై ఎన్నికల నియమావళిలో భాగంగా (ఆర్. పి. యాక్ట్ 1951 యు /ఎస్ 10ఏ)ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ అంశాన్ని ప్రతి అభ్యర్థి పరిగణలోకి తీసుకొని ఎన్నికల ఖర్చులు చూపాలని కోరారు.



## తండ్రి జైపాల్ యాదవ్ గెలుపు కోసం 5వ వార్డు 15వ వార్డులో ఇంటింటి ప్రచారంలో సంగీత వాణి జ్యోతి కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలే జైపాల్ యాదవ్ నీ కారు గుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపిస్తారు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 15మా నాన్నని కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని సంగీత వాణి జ్యోతి అని అన్నారు. ఆమనగల్ పట్టణంలో తండ్రి జైపాల్ యాదవ్ గెలుపు కోసం 5వ వార్డు 15వ వార్డులో ఇంటింటి ప్రచారం లో మ్యానిఫెస్టో ను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని సంగీత వాణి జ్యోతి అని అన్నారు. వెల్జాల్ సర్పంచ్ సంగీత శ్రీనివాస్ మాట్లాడుతూ. 60 ఏళ్లుగా కాంగ్రెస్ చేయని అభివృద్ధి తొమ్మిదేళ్లలో చేసి చూపించిన సీఎం కేసీఆర్ హైట్రిక్ ముఖ్యమంత్రిగా మళ్లీ కేసీఆర్ రావాలని సంగీత శ్రీనివాస్ తెలియజేశారు. టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను చూసి ప్రతిపక్షాలకు నిద్ర కూడా పట్టడం లేదన్నారు. రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ పార్టీలో నాయకుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైందని ఆమె తెలిపింది. బిఆర్ఎస్ పార్టీ వందకు పైగా సీట్లు గెలుస్తుందని సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్. జడ్పిటిసి అనురాధ పత్యా నాయక్. మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఖలీల్. కోట శ్రీనివాస్. సీనియర్ నాయకులు రామకృష్ణ. ఉప్పల రాములు. యూత్ వింగ్ విభాగం జిల్లా నాయకులు కొమ్ము ప్రసాద్. జంతుక కిరణ్.చలి చీమల సతీష్. రంజిత్ కుమార్. ఎడవల్లి రమేష్. మహమ్మద్ చాంద్ పాషా. వడ్డేమోని శివ. బోల్లు గణేష్. హైమద్ పాషా. రేపాని శివ. ఎండి పాషా. కార్తీక్. గణేష్. లండన్ యాదయ్య. చంద్రయ్య. రాములు. పురుషోత్తం. పాల్గొన్నారు

## గ్రామాల్లోని గ్రామ నర్సరీలలో కవర్లలో మట్టిని నింపేటప్పుడు పాటించాల్సిన నీయామాలను సూచించిన ఎంపీడీఓ నిరంజన్ వలీ



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 15 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంబుధవారం రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండీ నిరంజన్ వలీ పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ చేసేటప్పుడు ఈ క్రింది సూచనలు పాటించాలని తెలిపారు. లిమొత్తం 10 వేల మొక్కల నర్సరీలు మనంప్రతి గ్రామపంచాయతీకి పెంచుతున్నాము. లిఇందుకు 2:1:1 రేషియో లో ఎర్ర మట్టి, పశువుల ఎరువు, చెరువు మట్టి అవసరం అవుతుంది. 4 ట్రిప్పుల ఎర్ర మట్టి, 2 ట్రిప్పుల మాగిన పశువుల ఎరువు,2 ట్రిప్పుల చెరువు మట్టి (ట్యాంక్ సిల్ట్ ) చివికిన పశువుల ఎరువు అందుబాటులో లేకుంటే బెడ్ కు ఒక బస్తా చొప్పున వర్మి కంపోస్ట్ ఎరువు అవసరం అవుతుంది. లిఒక బస్తా డి ఏ పి రసాయన ఎరువు.భావిష్టిన్ 400 గ్రాములు ఒక ట్రిప్పు మట్టికి దీనినే కార్బన్డిజం మరియు మ్యాంగోజబ్ అంటారు.(శిలింద్ర నాషిని )కార్బో ఫ్యూడల్ గుళికలు ఒక ట్రిప్పుకు మట్టికి 600 గ్రాముల చొప్పున.(భూమిలో ఉండే వేరు తొలుచు , కాండం తోలుచు పురుగులు పోవడానికి)వేలు మందం ఉన్న జల్లెడ ద్వారా మట్టిని జల్లించి పై మిశ్రమాలను కలుపుకుంటూ బ్యాగ్ ఫిల్లింగ్ చేయవలెను.బ్యాగ్ ఫిల్లి%శీ%గ్ చేసే ముందే పది బెడ్లకు అలైన్మెంట్ ఏర్పాటు చేసి ఫ్లాగ్లు (కట్టెలు ) పాతి చుట్టూ తాడు ద్వారా బెడ్ అలైన్మెంట్ కట్టి అడ్డం 10, నిలువు 100 ప్యాకెట్ల చొప్పున బెడ్ ఏర్పాటు చేయవలెను.(బెడ్ 0.9 మీ వెడల్పు, 8 మీ. ల పొడవు ఉండవలెను.) బెడ్ కు బెడ్ కు మధ్యన రెండు ఫీట్ల దూరం ఉండవలెనుబెడ్ తప్పక తూర్పు - పడమర దిక్కులు ఉండేలా చూడాలి.ఏ రోజు నింపిన బెడ్ లకు ఆ రోజు వాటరింగ్ చేయవలెను.బ్యాగ్ ఫిల్లి%శీ%గ్ కు అనుగుణంగా మీ గ్రామపంచాయతీలో నర్సరీ కి కావలసిన విత్తనాలు, నారు, స్టంపులు ఏర్పాటు చేసుకొని బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి అయిన తర్వాత ఐదు రోజులు పూర్తిస్థాయిలో నీరు పట్టిన తర్వాత మాత్రమే సీడ్స్ డిబ్లింగ్ చేసుకోవలెను.ప్రతి నర్సరీలో పది ప్రైమరీ బెడ్ లు ఏర్పాటు చేయవలెను.ప్రైమరీ బెడ్ ఒక మీటర్ వెడల్పు మరియు ఒక మీటర్ పొడవుతో దీర్ఘ చతురస్రాకారంలో ఉండవలెను.లోతు 0.30 %ఎె% ఏర్పాటు చేసి, ఇందులో మొదటి 15 సెంటీమీటర్ల మట్టిని మాత్రమే ఉపయోగించవలెను. ఈ మట్టిలో ఇసుక, వర్మి కంపోస్ట్ కలిపి ప్రైమరీ బెడ్ ఏర్పాటు చేసుకోవలెను.కార్బన్డిజం మరియు మ్యాంగోజబ్ తో విత్తనములు మరియు స్ట%శీ%పులను తో శుద్ధి చేయవలెను. ఇట్టి వివరాలు ( రోజువారీగా జరుగుతున్న కార్యక్రమాలను )పూర్తిగా నర్సరీ రిజిస్టర్ లో ఏరోజుకారోజు నమోదు చేయాలని సూచించారు.

## దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 15తేదీ 14-11-2023 రోజున సాయంత్రం 7.30 గంటల సమయంలో డబ్బుల లావాదేవీ లో రాయికల్ మండలంలోని ధర్మాజిపేట కి చెందిన వాకిటి గంగారెడ్డి, సదన్ రెడ్డి, మ్యాకల సతీష్ ఏ అక్షిత్ మరియు మరికొంత మంది వ్యక్తులు వడ్డే లింగాపూర్ కి చెందిన బోరగల్ల రాజేశం యొక్క చికెన్ సెంటర్ ముందుకు వచ్చి బూతులు తిట్టి, రాజేశం మరియు అతని తమ్ముడు గంగారాం లను చేతి కడెం చేతులతో దాడి చేయగా, రాజేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు



## ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం రాబోతోంది: చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్

శంకర్‌పల్లి: నవంబర్ 15: (వార్త మిర్రర్ న్యూస్):ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం రాబోతోందని చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ అన్నారు బుధవారం శంకర్‌పల్లి మండల పరిధి ఎల్వర్తి గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.కేసీఆర్ పాలనలో ఎవరు అభివృద్ధిచెందారో ప్రజలే గమనించాలని భీం భరత్ విమర్శించారు. ఈ సందర్భంగా భీం భరత్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం పూటకు ఒక పార్టీ మారే వ్యక్తి అన్నారు. ఆయన వల్లచేవెళ్లకు ఒరిగిందేమి లేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే యాదయ్య నియోజకవర్గానికి ఏమి చేశాడో చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇస్తున్న ప్రతీ హామీ నెరవేరుతుందన్నారు. తనకు అవకాశం ఇస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తా అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మనీష్ రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్, రవీందర్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, ఎజాస్, శశికాంత్, మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ప్రధానలక్ష్యం



## హిందువులలో అత్యంత పవిత్రమైన మాసం కార్తీక మాసం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 15కార్తీక మాసం హిందువులలో అత్యంత పవిత్రమైన మాసం. కార్తీక మాసంలో అనేక ముఖ్యమైన పండుగలు వస్తాయి. శివుడు, విష్ణువును ఆరాధించడానికి ఉత్తమమైనది. ఈ పవిత్ర మాసంలో శివుడు, విష్ణువు కలిసి ఉంటారని నమ్ముతారు. ఈ మాసాన్ని పురుషోత్తమ మాస అని కూడా పిలుస్తారు.ఈ మాసంలో దీపారాధన, ఉపవాసం, రుద్రాభిషేకం, బిల్వపూజ, విష్ణుసహస్రనామ పారాయణం చేయడం వల్ల గొప్ప పుణ్యఫలం లభిస్తుందని, సర్వ పాపాల నుంచి విముక్తి లభిస్తుందని విశ్వాసం. అటువంటి పవిత్ర మాసం గురించి మరింత సమాచారం మీ కోసం ఇక్కడ ఉంది. కార్తీక మాసాన్ని ఎందుకు పవిత్రమైనది అని పిలుస్తారో చూద్దాం..చాలా దేవాలయాల్లో దీపోత్సవాలు ఈ సమయంలోనే జరగడం గమనించవచ్చు. అలాగే దీపావళి కూడా అదే సమయంలో వస్తుంది. కార్తీక దీపోత్సవం అంటే దీపాలు వెలిగించడం. దీపం మన శరీరానికి ప్రతీక అయితే, కాంతి మన ఆత్మకు ప్రతీక. మనం దీపం వెలిగిస్తే, మన మనస్సు స్వచ్ఛంగా మారుతుందని, చీకటి, అజ్ఞానం, కోపం, దురాశ, అసూయ, ద్వేషం, పగ వంటి అన్ని ప్రతికూలతల నుండి విముక్తి పొందుతుందని నమ్ముతారు.అంతర్గత ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం ఎదురుచూడడానికి, మంచి వ్యక్తులుగా ఎదగడానికి ఇది గొప్ప అవకాశాన్ని ఇస్తుంది. నిజమైన ఆనందాన్ని అనుభవించడానికి మనస్సు, శరీరం, ఆత్మ స్వచ్ఛతను పాటించడం, మన స్పృహ స్థాయిని పెంచడం చాలా ముఖ్యం. కార్తీక మాసం వీటికి అనువైన సమయంగా చెబుతారు.పవిత్ర కార్తీక మాసంలో జామకాయ చెట్టును పూజిస్తారు. కల్పవృక్షం, అమృతఫలం అని కూడా పిలువబడే ఈ చెట్టుకు శివపురాణంలో ప్రస్తావన ఉంది.కార్తీక పూర్ణిమ నాడు, శివుడు భూమిపైకి దిగి, మొత్తం విశ్వంతో ఏకమవుతాడని నమ్ముతారు. ఈ రోజున 365 వత్తులతో నెయ్యి దీపాలు వెలిగిస్తే సంవత్సరంలో ప్రతిరోజు దీపాలు వెలిగించినదానితో సమానం. కార్తీక పౌర్ణమి నాడు ఉపవాసం, సాత్విక ఆహారం తీసుకోవడం వల్ల మన శరీరం, మనస్సు శుభ్రపడతాయి. ఈ రోజున బ్రాహ్మణులకు అన్నం, బెల్లం, పండ్లు, పాల రూపంలో నైవేద్యాలు సమర్పించాలి.ఓం నమః శివాయః మంత్రాన్ని పఠించడం మన మనస్సును ఉన్నత స్థాయికి దుగుతుంది. కార్తీక మాసంలో గుడిలో లేదా ఇంట్లో కూర్చొని ఈ మంత్రాన్ని జపించండి.ఈ పవిత్ర మాసంలో దీపావళి, ఏకాదశి, గోపూజ వంటి వివిధ పండుగలు వస్తాయి. వీటిని భక్తితో పాటిస్తే శివుని అనుగ్రహం కలుగుతుంది.కార్తీక మాస ఆచారాలను పాటించడం ద్వారా వ్యక్తిగత క్రమశిక్షణ, సమాజం విలువలను పొందగలం. నదులు లేదా సరస్సుల దగ్గర సూర్యోదయానికి ముందు స్నానం చేయడం ద్వారా ఉదయాన్నే లేవడం నేర్చుకుంటాం. చల్లటి నీటితో స్నానం చేయడం ద్వారా శీతాకాలాన్ని ఎదుర్కోవచ్చు. నీటి కాలుష్యం, ఆరోగ్యం గురించి మనం తెలుసుకోవచ్చు. ఇలా కార్తీక మాసం చాలా పవిత్రమైనది, శుభమైనదిగా భావిస్తారు. ఈ మాసంలో చాలామంది ఉపవాసాలు ఉంటారు. నాన్ వెజ్ తినరు.. తినకూడదు కూడా.





## ధన బలం, డాంబికలతో ప్రచారం చేస్తున్న పార్టీల మధ్య ప్రజల కోసం పనిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీల మధ్య పోటీ

మిర్యాలగూడలో ఎర్రజెండా ఎగరేస్తాం సీపీఎం అభ్యర్థి రంగారెడమిర్యాలగూడ, నవంబర్ 15:-( వార్త మిర్రర్ ) యుుధనబలం, ప్రజా బలం మధ్య జరుగుతున్న ఎన్నికలలో మిర్యాలగూడలో ఎర్రజెండా ఎగరటం ఖాయమని సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం జరిపారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు శాలువలు. పూలదండలతో సన్మానించి అభినందనలు తెలిపారు. మహిళలు మంగళ హారతులు పడుతూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మీడియాతో మాట్లాడుతూ. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. నయా నవాబు మాదిరిగా దొరల గడీల పాలన సాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో లేని అధికార పార్టీ ఎమ్మెల్యే వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. తాను మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయి తప్ప కొత్తగా ఏమీ లేదని ప్రజలు గుర్తించాలన్నారు. దాన ధర్మాల ముసుగులో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిజ స్వరూపం ఎన్నికల్లో బట్టబయలైందన్నారు. సొంత పార్టీ టికెట్ కేటాయించక ముందే నామినేషన్ వేసి తన అధికార దాహాన్ని ప్రదర్శించాడని విమర్శించారు. కౌన్సిలర్ గా గెలిచిన వార్డునే చక్కదిద్దుకోలేని ఆయన నియోజకవర్గ మొత్తాన్ని ఏ మేరకు ఉద్ధరిస్తాడో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. మున్సిపాలిటీలో ప్రజా సమస్యల కోసం పోరాటం చేయలేకపోయినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అసెంబ్లీలో ప్రజల కోసం ఏం మాట్లాడుతాడు ఏం పోరాటం చేస్తాడని రంగారెడ్డి ఏద్దేవా చేశారు . కాంగ్రెస్ బీఅర్ఎస్ అభ్యర్థులు దందాలు చేసి మిర్యాలగూడను దోచుకోవడానికే ఓట్ల కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గెలవడానికి ప్రయత్నిస్తున్న విషయాన్ని ప్రజలందరూ గుర్తించాలని కోరారు. నీతి నిజాయితీగా పార్టీలకు అతీతంగా చట్టసభల్లో ప్రజా గొంతుక వినిపించే అందరివాడుగా ప్రజలు తనను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని. మిర్యాలగూడ గడ్డపై మరోసారి ఎర్రజెండా ఎగరటం ఖాయమని జూలకంటి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు రవినాయక్ చౌగాని సీతారాములు, సైదమ్మ, రాగిరెడ్డి మంగారెడ్డి, పోలేపల్లి గోవింద్ రెడ్డి,రామకృష్ణ, రవి పాల్గొన్నారు.

## రంగాపూర్ వ్యవసాయ క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పత్రికా సమావేశం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి



వార్త మిర్రర్ మంచాల, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 15ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల మండలంలో పల్లె పల్లెకు రంగన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఆగపల్లి, కాగజ్ ఘాట్, అస్మత్ పూర్, చాంద్ ఖాన్ గూడ, కుర్రవాని తండా, సత్తి తండా, లోయపల్లి ఆయా గ్రామాల చౌరస్తాలలో కాంగ్రెస్ అధిష్టానం రూపొందించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి ఆయా గ్రామాలలో వివిధ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి వచ్చిన వారికి మల్ రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి ఎప్పుడూ అన్యాయం జరగదని ఎల్లవేళలా వారికి తోడుంటామని హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేసి హస్తం గుర్తుకు ఓటు వేసి పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. మధ్యాహ్నం సమయంలో రంగాపూర్ అబ్జర్వేటరీ వ్యవసాయ క్షేత్రంలో కాంగ్రెస్ పార్టి ముఖ్యనాయకులతో కలిపి పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్ష్మీపతి గౌడ్, జాతీయ కిసాన్ సెల్ అధ్యక్షుడు కోదండ రెడ్డి, ఈసీ శేఖర్ గౌడ్ (మామ), మర్రి నిరంజన్ రెడ్డి, కావలి నరసింహ్మా తదితరులు వేదికపై తమదైన శైలిలో టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ విమర్శించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ బి ఆర్ఎస్ రూపొందించిన మేనిఫెస్టోలోని పథకాలన్నీ గతంలో కాంగ్రెస్ పార్టీ రూపొందించినవేనని ఆయన అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా కొనసాగిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆగడాలు అన్ని ఇన్ని కావని వేల ఎకరాల భూములను మాజీ పట్వారి రామ్ రెడ్డి సహాయంతో కాజేశాడని ఆయన ఆరోపించారు. ఇబ్రహీంపట్నం బస్ డిపో దగ్గర 70 ఎకరాల మిగులు భూమికి రాత్రికి రాత్రే దొంగ ఓఆర్సీ తెచ్చి దోచుకున్నారు. ఇబ్రహీంపట్నంలో జరిగిన భూదంధాలన్నీ కేసీఆర్ కను సన్నల్లోనే జరిగాయని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన అన్నారు. భూభాగోతాలు బయటపడతాయని భయంతోనే పోయిన సారి గెలిచిన నన్ను ఓడించారని, మల్ రెడ్డి అయితే ప్రజల కోసం ఉంటాడు మంచిరెడ్డి అయితే కెసిఆర్ కాపలా కుక్కలాగా ఉంటాడని ఓడిన వ్యక్తిని గెలిచినట్టు చిత్రీకరించారని అన్నారు. ఫార్మాసిటీ లాంటి భూదందాల కోసం కేసీఆర్ ఎమ్మెల్యే మంచిరెడ్డిని గెలిపించుకున్నాడని ఆరోపించారు. జిల్లా కలెక్టరేట్ వద్దని ఎమ్మెల్యే సంతకాలు పెడితే నేను కొట్లాడి కలెక్టరేట్ సాధించానన్నారు. కోహెడ పండ్ల మార్కెట్ నిర్మించిన కొద్ది రోజుల్లోనే కుప్పకూలిపోయిందన్నారు. నిన్న సభలో కేసీఆర్ అన్ని అబద్ధాలే పలికారని, ఇబ్రహీంపట్నంను మంచిరెడ్డి బంగారు తునకలాగ తయారు చేశాడని తద్వారా మంచిరెడ్డి విదేశాల్లో బంగారు గనులలో పెట్టుబడులు పెట్టారని తెలియదా అన్నారు. మెడికల్ కాలేజ్ ని తీసుకువచ్చా అని చెప్పారు ఎక్కడ నిర్మించారో చూపించాలని అన్నారు. కుటుంబ నియంత్రణలో సరైన వైద్యం లేక మహిళలు నిండు ప్రాణాలు కోల్పోయారు దీనికి బాధ్యులు ఎవరో తెలియదానని, అప్పుల వాళ్లకి అప్పు కట్టలేక బాత్రూం లో దాచుకున్న వ్యక్తికి ఇప్పుడు వేలకోట్ల ఆదాయం ఎక్కడిది అని ప్రశ్నించారు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందినప్పుడు మంచిరెడ్డి ఆస్తి ఎంత ఇప్పుడు ఎంత అన్నారు. నామినేషన్ కి వేలసంఖ్యలో వచ్చిన కాంగ్రెస్ శ్రేణులపై దాడి చేయించి మళ్లీ కాంగ్రెస్ పైనే ఆరోపణలు చేస్తున్నాడని మల్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ బలగాన్ని చూసి మంచిరెడ్డికి ఓటమి భయం పట్టుకుందని స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. దొంగే దొంగ అన్నట్లుగా ఉంది మంచిరెడ్డి పరిస్థితి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి రెడ్డి అవినీతి చిట్టాను బయటికి తీస్తాం అని తెలంగాణ రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో కాంగ్రెస్ గెలవడం ఖాయం అప్పుడు మంచిరెడ్డి తగిన మూల్యం మంచిరెడ్డి చెల్లించుకోక తప్పదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన అక్రమాలకు సంబంధించిన తగిన ఆధారాలు మా వద్ద ఉన్నాయని కనుకనే ఆరోపిస్తున్నామని అన్నారు. ఆరోజుల్లో వ్యవసాయ పరిశోధన కేంద్రం, కళాశాల, ఆధ్యాత్మిక సెంటర్, యాచారం మండలంలో 50 పడకల ఆసుపత్రి నిర్మించాలని ఆ రోజుల్లోనే వినతి పత్రాలు అందించినా ఏ ఒక్కటి అభివృద్ధికి నోచుకోలేదని జాతీయ కిసాన్ సెల్ అధ్యక్షుడు కోదండ రెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కోదండ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్షపతి గౌడ్, మర్రి నిరంజన్ రెడ్డి, ఈసీశేఖర్ గౌడ్ (మామ), కొత్త కురుమ శివకుమార్, మంచాల మాజీ ఎంపీపీ జయమ్మ, సిపిఐ పార్టీ నాయకులు కావలి నరసింహ్మా, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం సరూర్నగర్ ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి కెఎల్అర్

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కె ఎల్ అర్)కి మద్దతుగా సరూర్ నగర్ డివిజన్ భగవత్ సింగ్ నగర్ లలో గడపగడపకు తిరుగుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు కు ఓటు వేసి బారి మేజరిటీ తో గెలిపించాలని కోరిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లెంకి ధనరాజ్ గౌడ్,గట్ల రవీంద్ర, ఆకుల అరవింద్,పంతంగి రాము గౌడ్,గుల్షాన్,ఇమ్రాన్ అలీ,అక్బర్ కళ్యాణ్ యాదవ్, చిన్న, కిషోర్, రమేష్, రామం రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, రవీంద్ర కుమార్

దేవరకొండ నవంబర్ 15 వార్త మిర్రర్::అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి అని దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకొండ పట్టణంలో 12వ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.......బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగింది అని ఆయన తెలిపారు.ప్రతి ఇంటింటికి సురక్షితమై తాగు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన తెలిపారు.సీఎం కేసీఆర్ పాలనలోనే వ్యవసాయం పండుగలా మారిందన్నారు.ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలి అని కోరారు.అద్దంలా మెరిసే రహదారుల నిర్మాణం జరిగినా, కారు గుర్తుకు వేసిన ఓటు ద్వారానే వచ్చాయని తెలిపారు. కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతారు అని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపియడం ద్వారా దేవరకొండ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఆంజనేయులు, ఇలియస్,గాజుల రాజేష్,వేముల రాజు,తౌఫిక్ ఖాద్రి,బోడ్డుపల్లి కృష్ణ, తదితరులు ఉన్నారు.



## ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రశ్నిస్తే దాడులా కంకణాల శ్రీధర్ రెడ్డి పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

చింతపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 15నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా లో బి ఆర్ ఎస్ గుండాల చేసిన దాడిలో గాయపడిన బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణల శ్రీధర్ రెడ్డిని పరామర్శించిన చింతపల్లి బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా బహిరంగ సభకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మొన్న జరిగిన ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సాగర్ నియోజకవర్గ ప్రజలను మరోసారి మాయమాటలతో మోసపుచ్చుడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రిని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎందుకు మా నియోజకవర్గానికి వస్తున్నారని అడగడం కోసం ఆ నియోజకవర్గ ప్రజల పక్షాన నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రశ్నించడానికి అడ్డుకుంటే సమాధానం చెప్పే చేతకాక ఒడి పోతున్నామని అసహనంతో ఉన్న బి ఆర్ ఎస్ గుండాలు విచక్షణ రహితంగా ప్రజాస్వామ్యాన్ని కూనిచేస్తూ ఒక జాతీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు అని కూడా ఇంకితజ్ఞానం లేకుండా దాడి చేయడం సిగ్గుచేటు తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూనీ చేస్తున్న పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని ఆరోపించారు.




## మిర్యాలగూడ ఎన్నికల బరిలో 23 మంది అభ్యర్థులు

మిర్యాలగూడ, నవంబర్15:- ( వార్త మిర్రర్ ఈ నెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారంతో ముగిసింది. మిర్యాలగూడనియోజకవర్గంలో వివిధ ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు మొత్తం 23 మంది బరిలో ఉన్నట్లు మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి,ఆర్డీవో బి. చెన్నయ్య పేర్కొన్నారు. ఈనెల 13న నామినేషన్ల స్క్రూటీనీల అనంతరం 33మంది అభ్యర్థులు మిగులగా, బుధవారం నాటి ఉపసంహరణ గడువు ముగిసే సరికి పదిమంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 23మంది బరిలో మిగిలారు.ఉపసంహరణ ప్రక్రియను ఆర్వో కార్యాలయంలో సాధారణ పరిశీలకుడు అవినాష్ చంపావత్ (ఐఏఎస్),వ్యయ పరిశీలకుడు డిఎం నింజే (ఐఆర్ఎస్) పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. 1.జూలకంటి రంగారెడ్డి (సిపిఐఎం పార్టీ) 2.నల్లమోతు భాస్కరరావు (బిఆర్ఎస్ పార్టీ)3.బత్తుల లక్ష్మారెడ్డి (భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ) 4.సాధినేని శ్రీనివాసరావు (బిజెపి) 5.పి.అశోక్ రెడ్డి( జన శంఖారావం పార్టీ) 6.కోలా సైదులు (ప్రజావాణి పార్టీ) 7.వస్కుల గోపి( ఎం సి పి ఐ యు పార్టీ)8. తరి ఎల్లయ్య (ధర్మ సమాజ్ పార్టీ) 9.దేవులపల్లి కార్తీక్ రాజు (నవరంగ్ కాంగ్రెస్ పార్టీ)10. నంది పాటి జానయ్య (తెలంగాణ సకల జనుల పార్టీ) 11.పెద్ద అంజయ్య వజ్జగిరి (బహుజన్ ముక్తి పార్టీ)12. బొడ్డు వెంకటేశ్వర్లు (భారత్ చైతన్య యువజన పార్టీ)13. కుక్కడాల మనోజ్ కుమార్ (విద్యార్థుల రాజకీయ పార్టీ)14. బంటు రవి (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా) ఇండిపెండెంట్ అభ్యర్థులుగా 15.గుండ్రెడ్డి జనార్దన్ రెడ్డి, 16.పగడాల ఎల్లయ్య,17. బా రెడ్డి లక్ష్మారెడ్డి18. బాలుసాని కృష్ణయ్య19. మట్టపల్లి అంకులమ్మ 20.మల్లిడి వెంకట రామారెడ్డి 21. మహేశ్వరం చిరంజీవి22. సయ్యద్ ఫరూక్ సైదా లావూరి లు బరిలో ఉన్నట్లు ప్రకటించారు.



## దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలు నాయక్ గెలుపు ఖాయం

కొండ మల్లేపల్లి నవంబర్ 15 వార్త మిర్రర్ :కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఉమ్మడి చెన్నారం గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ గెలుపు కొరకై ప్రచారం నిర్వహించారు.మొదలు ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి, మేనిఫోస్టోలను అందించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు రామావత్ జగన్నాయక్, మాజీ ఎంపిటిసి లాలు నాయక్, బాల్ సింగ్, కృష్ణా రెడ్డి,పెద్దిశెట్టి సుధాకర్, సుఖ్య, మోహన్, తుకారాం, యువజన నాయకులు రామావత్ రమేష్ నాయక్, రామావత్ సేవా నాయక్,అఖిల్, రాజు, పాల్గొన్నారు....



## కోరటికల్ గ్రామంలో బిఆర్ఎస్ నుంచి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెసు పార్టీలో చేరిక

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 15 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కొరటికల్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నుండి బీర్ల ఐలయ్య సమక్షంలో 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కట్టెకోల హనుమంతు గౌడ్, కందటి అనంతరెడ్డి, మామిడి నర్సిరెడ్డి, బొడిగె వెంకటయ్య శ్రీరాముల బహనా ఋషి ఆధ్వర్యంలో సుంచు స్వామి, కందుల మల్లేష్, చుంచు సంజీవ, సుంచు దుర్గయ్య, చుంచు మహేష్ , కొమ్మ గళ్ళ బాబు, వేముల సుదర్శన్, వేముల రవి, వేముల సంజీవ, బుర్ర మల్లయ్య, దంతూరి మల్లేష్, చుంచు ముత్తయ్య, జోగు ఆదినారాయణ, కొమ్మ గళ్ళ నరసయ్య, ఊదరి మల్లయ్య ,కోల నర్సయ్య గౌడ్, చుంచు ఎల్లమ్మ కాంగ్రెసు బుధవారం రోజు పార్టీలో చేరినారు.



## గడపగడపకు ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మెట్ పల్లి వార్త మిర్రర్ నవంబర్ 15:కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగ్ రావు చేయి గుర్తు కు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో భాగస్వాములు కావాలని మెట్ పల్లి పట్టణం లోని సుల్తాన్ పురలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు న్యాయవాదులు మహమ్మద్ రజాఖ్, అబ్దుల్ హఫీజ్, హఫీజ్ పటేల్, జుబేర్, షాకీర్, షాదుల్లా, రహమత్, అశ్రార్, తదితరులు పాల్గొన్నారు



## బీఆర్ఎస్ కు ఉద్యమకారుల బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

దేవరకొండ నవంబర్ 15 వార్త మిర్రర్ :తెలంగాణ ఉద్యమాల్లో మొదటి నుండి పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులైన టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి బిక్కుమాండ్ల లక్ష్మీ నారాయణ రైతు విభాగం అధ్యక్షుడు గోపార్ల జంగయ్య.మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల హాక్ తో పాటు మరో 30 మంది నేడు వారు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బాలునాయక్ సమక్షంలో నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు టిఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేదని. అంత వేరే పార్టీ నుంచి వచ్చిన వారు పెత్తనం చేస్తున్నారని అది నచ్చకె విలువలు లేని చోట మేము ఉండలేము అని వారు అన్నారు. ఈఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పనిచేస్తాం అని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యునుస్. సీనియర్ కాంగ్రెస్ నేతలు జాల నర్సింహారెడ్డి. పున్న వెంకటేష్. నజీర్ అహ్మద్. బిష్మాచారి.యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్. అల్లావుద్దీన్.కైసర్. సాయి సుబ్బు. గార్లపాటి దామోదర్. పాల్గొన్నారు..





## చేతి గుర్తుకే మన ఓటు

### ఇస్త్రీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 15ఎన్నికల నేపథ్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ఆరు గ్యారంటీలను ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రచారం చేస్తున్నారు.అ నేపథ్యంలో కుల వృత్తులపై ఆధారపడే రజకులు ఇస్త్రీ చేస్తూ ఎన్నో బాధలను పడడాన్ని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యక్షంగా తనే ఇస్త్రీ చేస్తూ గమనించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందనీ కుల వృత్తుల మీద ఆధారపడిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోని వారి ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీని ఆదరించి చేతి గుర్తుకు ఓట్లు వేసి కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# గిరిజన తండాల అభివృద్ధికి కృషి చేస్తా:

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్ వార్తా మిర్ర న్యూస్ నవంబర్ 15ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని కోశ్యగుండు తండాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,చీమర్ల అర్జున్ రెడ్డి,కడ్తాల్ ఎంపిపి కమ్లీ మోత్య నాయక్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్య నాయక్‌లు కలిసి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు.కాంగ్రెస్ తోనే సంక్షేమం సాధ్యమవుతుందని చేతి గుర్తుకు ఓట్లు వేసి కల్వకుర్తిలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలిపారు.గిరిజన తండాల అభివృద్ధికి చేయూతనందిస్తానని ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్లన్నీ అధ్వానంగా తయారైనయని అసమర్థత ఎమ్మెల్యే వల్ల తాండావాసులు అంధకారంలో ఉన్నారని వారు ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తాండాలన్నీ సస్యశ్యామలం చేస్తానని వారు గిరిజనులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్య నాయక్, కడ్తాల్ ఎంపీపీ కమ్లి మోత్య నాయక్, గిరిజనుల సంఘ రాష్ట్ర నాయకులు హనుమాన్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల రోజు వారి ఖర్చులను రిటర్నింగ్ అధికారికి తెలపాలి

### దేవరకొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు



దేవరకొండ నవంబర్ 15 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుండి తమ ప్రచార కార్యక్రమాలు ముగిసే వరకు ఎన్నికల కొరకు వారు ఖర్చు చేసిన రోజువారి ఖర్చులను రిజిస్టర్ తో కూడిన దేవరకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం నందు తప్పక ప్రతిరోజు ఉదయం 11 గంటలకు హాజరుకావాలని రిటర్నింగ్ అధికారి శ్రీరాములు తెలిపారు. వివరాలు తెలుపని ఎడల ఎన్నికల నియమావళి ఆర్పి యాక్ట్ 1951 %ఖ/ం 10ూా% యాక్టిపై హాజరుకాని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు.



## సొంతగూటికి బీఆర్ఎస్ నేతలు

### బిఆర్ఎస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు

కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 15కడ్తాల్ గ్రామపంచాయతీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ రోజు కాంగ్రెస్ పార్టీని వీడి తిరిగి బీఆర్ఎస్ పార్టీ సొంత గూటికి చేరుకున్నారు. కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, శాసనసభ్యులు జయపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.తెలంగాణ జాతిపిత కెసిఆర్ నాయకత్వంలో పనిచేయడం పూర్వజన్మ సుకృతమని, బీఆర్ఎస్ మేనిఫెస్టో తోనే సుస్థిరమైన పరిపాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలులో ఉన్నాయని ముఖ్యంగా రైతుల పట్ల కెసిఆర్ ముందుచూపు వెలకట్టలేనిదని ఆయన అన్నారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో కర్రోళ్ల బిక్షపతి,మొగిళ్ల చెన్నయ్య, అనపోసల పాండు, ఎర్రోల్ల యాదయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దశరథ్ నాయక్, కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి), జిల్లా రైతు సమన్వయ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ వీరయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## ఏబీవీపీ ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ బిర్సా ముండాజయంతి వేడుకలు

దేవరకొండ నవంబర్ 15 వార్త మిర్రర్ :ఏబీవీపీ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలోబుధవారం రోజున "శ్రీ భగవాన్ బిర్సా ముండా" జయంతి సందర్భంగా దేవరకొండ లోని వివేకానంద ఒకేషనల్ కళాశాలలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపీచంద్ మాట్లాడుతూబిర్సా ముండా (1875%--%1900) లేదా బిర్సా భగవాన్ భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు. ఇతడు ముండా జాతికి చెందినవాడు.19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝార?ండ్ ఆటవిక ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడు. 22 ఏళ్ల వయసు ( 1897)లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారు తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడు. ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉంది. ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక ఆటవిక జాతుల నాయకుడు బిర్సా ముండా.బ్రిటిషు వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారతీయ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధునిగా బిర్సా ముండా పేరును అత్యంత గౌరవంతో ప్రస్తావిస్తారు. కనీసం పాతికేళ్లు కూడా దాటకుండానే ఇవన్నీ సాధించడం వల్ల ఈయన ఘనత మరింత ఉత్కృష్టమైనది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు అంకురి శ్రీకాంత్, సోషల్ మీడియా ఇన్చార్జ్ యలమల హేమసుందర్,అమితేష్ఈశ్వర్ కళాశాల అధ్యక్షురాలు,అంజలి నగరం గర్ల్స్ కోకన్వీనర్ కావ్య, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం ఖాయం .కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దోనాల కృష్ణారెడ్డి

### చంద్రాయన్ పల్లి లో దోనాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జోరుగా గడపగడప ప్రచారం

మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 15రాష్ట్రంలో బీఆర్ఎస్ .బిజెపి పార్టీలను రాష్ట్ర ప్రజలు నమ్మరని ఆ పార్టీలకు నవంబర్ 30న జరగబోయే ఎలక్షన్లలో ఓటుతో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దోనాల కృష్ణారెడ్డి అన్నారు. చంద్రాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి మద్దతుగా దోనాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ చేయి గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా దోనాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఈ తొమ్మిదిన్నర ఏళ్లలో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనకు కృషి చేయకుండా నిర్వహించిన కొన్ని పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు లీక్ చేసి విద్యార్థుల జీవితాలను ఆగం చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీలను మేనిఫెస్టోలో ప్రకటించి ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తుందన్నారు. బిజెపి పార్టీ కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తుందని ఈ రెండు పార్టీలను రాష్ట్ర ప్రజలు బంగాళాఖాతంలో కలపడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని రాష్ట్ర ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని వారు చాలా ఆలోచనతో చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గానికి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జైపాల్ యాదవ్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమాత్రం లేదని ఆయన అన్నారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హామీలు తప్ప అమలుకు నోచుకోలేదన్నారు.2018 సాధారణ ఎలక్షన్లలో ఆమనగల్ పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో స్వయాన ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నో హామీలు ప్రకటించినప్పటికీ ఏ ఒక్కటి నెరవేరాలేదన్నారు. కావున నియోజకవర్గ ప్రజలు ఆలోచించి విద్యావంతుడైన కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కృష్ణారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కసిరెడ్డి. పురుషోత్తం రెడ్డి, కసిరెడ్డి. రామిరెడ్డి, కసిరెడ్డి. నర్సిరెడ్డి, రమేష్ రెడ్డి, గడుసు. సురేష్ ,గడుసు. తానయ్య, గడుసు .మల్లయ్య, గడుసు .లక్ష్మయ్య, ఎం. ముత్తయ్య ,పగడాల. బలరాం, జి. గౌతమ్, దోనాల .రజనీకాంత్ రెడ్డి, ఎం. కొండల్ యాదవ్ ,ఎం. సురేష్ యాదవ్ ,జి. ప్రదీప్ ,పగడాల శ్రీను, పడాల . పెంటయ్య పాల్గొన్నారు.





## దాచారం గ్రామంలో గడపగడపకు ప్రచారం

వార్త మిర్రర్ మోత్కూర్ నవంబర్ 15మోత్కూరు మండలం దాచారం గ్రామంలో రెండవ రోజు తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోసం గ్రామంలోరెండవ రోజు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ గారిని అదిగ మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో గడపగడప ప్రచారంలో బాగంగా మరియు గ్రామంలో అన్ని విధులల్లో ప్రచారం చేయడం జరిగింది జరిగిన అభివృద్ధి ప్రజలకు చెప్పడం మరియు కేసీఆర్ గారి మ్యానిఫెస్టో లో ఉన్న అన్ని పథకాలు వివరించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అండెం రాజిరెడ్డి గ్రామశాఖ అధ్యక్షుడు కడమంచి వస్తాధ్ సంజీవరెడ్డి భీమనబోయిన కొమురయ్య జినుకల కిష్టయ్య ఇట్టబోయిన రవి పోవాకు యాదయ్య దొంతర బోయిన మురళి మర్రి చంద్రయ్య ననుబోతు నరేందర్ ఆకుల అవిలయ సాదుల నర్స య్య గంగమల్లు కడమంచి శ్రీను అశోక్ ముక్కామల మహేష్ శ్రీరాముల నరేష్ సమ్మటి చంద్రయ్య ముక్కాముల సైదులు తదితరులు పాల్గొన్నారు.



## చింతపల్లి బీసీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ముమ్మర ప్రచారం

### గడప గడపకు 6 గ్యారెంటీ పథకాలు వివరిస్తూ ఎన్నికల ప్రచారం

### దేవరకొండ కిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పార్టీ నాయకులు

చింతపల్లి వార్త మిర్రర్ నవంబర్ 15చింతపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో బుధవారం చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి గడపగడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హస్తం పార్టీకే పట్టంకట్టాలని, దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయ క్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూనే 6గ్యారంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రచారం ముమ్మరం చేసిన అభ్యర్థులు.ఒక్కసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని వేడుకుంటున్నారు. చింతపల్లి గ్రామంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. పలువురు బీఆర్ఎస్, బీజేపీ నేతలు హస్తం పార్టీ కండువాలు సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి సమక్షంలో కప్పుకున్నారు.విస్తృతంగా జనంలోకి వెలుతూ తమకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఎంపీటీసీ సదానందం ,ఉపసర్పంచ్ సలీం, పిఎసిఏ చైర్మన్ లింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గోవింద్ రవికుమార్, కందుకూరు గిరి, చాట్లకిషన్,కొప్పుల శ్రీను, గుడెల్లి కోటేష్, ఎలిమినేటి నరసింహ్మా,కిరణ్,నరేష్ ,అక్బర్ ,రాజేష్ ,కోటేష్ ,శ్రీనాథ్, రాము,సైదులు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



## కుంభం ప్రచారంలో అపూర్వ స్పందన
## మంగళహారతులతో స్వాగతం పలికిన గ్రామాలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి మండలంలోని వడపర్తి, రామకృష్ణాపురం, పెంచికలపహాడ్, రామచంద్రాపురం, చీమల కొండూరు, ముస్త్యాల పెల్లి, వీరవెల్లి చందుపట్ల బండ సోమవారం గ్రామాలలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించగా ఆయనకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. గ్రామ గ్రామాన మహిళలు, పూల వర్షం కురిపిస్తూ మంగళహారతులతో స్వాగతం పలికారు. యువకులు డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ బాన సంచాలు పేల్చి, జై కాంగ్రెస్, జై కుంభమంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన వారు గ్యారెంటీ కార్డు పథకాలను ప్రజలకు వివరించారు. తెలంగాణను ఇచ్చింది తల్లి సోనియమ్మ అని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియా మకు గిఫ్ట్ ఇయ్యాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం, సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కట్టిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా ఇప్పటివరకు చెక్కుచెదరలేదని, కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టులు నిర్మించిన పిల్లర్లు కుంగిపోవడం ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు. కమిషన్లకు కక్కుతుబడి కాలేశ్వరాన్ని నాణ్యత లోపంతో నిర్మించడం వలన లక్షల కోట్లు బూడిదలో పోసిన పన్నీర్ అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ఓటు వేసి గెలిపిస్తే, సేవకుడిలా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీసీసీ కమిటీ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్, చిక్కుల వెంకటేష్,ఎల్లంల జంగయ్య యాదవ్, సర్పంచులు జీలుగు కవిత సతీష్ పవన్, నానం పద్మ కృష్ణ గౌడ్, తంగలపల్లి కల్పనా శ్రీనివాసచారి,ఆదినారాయణ, చిన్నం శ్రీనివాస్, చిన్నం బాలేశ్వర్,సురుపంగ చందు, సుక్క స్వామి, ఎడ్ల శ్రీనివాస్, కోట పెద్ద స్వామి,



## రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పోలీసు శాఖకు ప్రతిష్ఠాత్మకం
## పోలీసు శాఖతో కలిసి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
## సీపీ డి.ఎస్ చౌహాన్ ఐపిఎస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల మీద భువనగిరి జిల్లా ఎన్నికల వ్యయ పర్యవేక్షకులు మరియు ఇతర అధికారులతో రాచకొండ కమిషనర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాచకొండ కమిషనర్ శ్రీ డి ఎస్ చౌహాన్ ఐపిఎస్, యాదాద్రి భువనగిరి జిల్లా వ్యయ పర్యవేక్షకులు మరియు ఎన్నికల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి యాదాద్రి భువనగిరి జోన్ పరిధిలో తీసుకున్న భద్రతా చర్యలు, అవసరమైన చోట్ల ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, అక్రమ నగదు తరలింపు, నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న అక్రమ మద్యం వంటి వాటి మీద నమోదు చేసిన కేసులు మరియు ఎన్నికల బందోబస్తు సంబంధించిన మరియు ఇతర అంశాల గురించి చర్చించడం జరిగింది. రాచకొండ కమిషనర్ శ్రీ డి ఎస్ చౌహాన్ ఐపిఎస్ గారితో పాటు, సమావేశానికి హాజరైన ఇతర అధికారులు తమ తమ శాఖల తరపున చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న భద్రతా చర్యల గురించి వివరించడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను పకడ్బందీగా, పారదర్శకంగా %జజ% కెమెరాలను ఏర్పాటు చేసి, అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించామని తెలిపారు. సరైన వివరాలు లేకుండా తరలిస్తున్న పరిమితికి మించిన అక్రమ నగదును ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గారి సమక్షంలో సీజ్ చేయించి ప్రొసీజర్ ప్రకారం డిస్ట్రిక్ట్ సర్వెలెన్స్ టీం, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్ టీం లు విధుల్లో సక్రమంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యాదాద్రి డీసిపి రాజేష్ చంద్ర ఐపీఎస్, హనుమంత్ కొండిగ ఐఏఎస్, విపుల్ కుమార్ ఐపిఎస్, రాకేష్ కుమార్ ఐడీఎస్, చౌటుప్పల్ ఏసిపి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు



## ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు
### ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తా
### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఎన్నికల ఇన్చార్జ్ గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 15నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చెరుకూరు గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుర్క జైపాల్ పాల్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న తెలంగాణ ఫుడ్ కమీషన్ ఛైర్మెన్ కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం నమ్మకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అందిన సంక్షేమ పథకాలు. గ్రామాల అభివృద్ధి. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీళ్లు. అందించిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అని గడప గడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు జైపాల్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నాయకులు విఠాయిపల్లి రమేష్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బచ్చలకూర శ్రీను చెరుకూరి రామరాజు జీ జే వై నియోజకవర్గ నాయకులు కంబాలపల్లి అల్లాజీ బన్నీ నరసింహ బాబురావు శేఖర్ వెంకటాపురం శివ జంతుక గిరి నాయకులు బీ.ఆర్.ఎస్ శ్రేణులు, యువకులు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలకు భారీ షాక్
## బిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో భారీ చేరికలు

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 15వెల్దండ మండలం బైరాపూర్ గ్రామంలో యువత ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కి ఏకగ్రీవంగా మద్దతు తెలిపి 120 మంది యువకులు బిఆర్ఎస్ చేరికలు.పోతేపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ పెద్ద సైదయ్య వార్డు సభ్యులు మార్కండేయ, యాదయ్య,యాదయ్య,కొండల్ యాదవ్ తో పాటు 10 మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఎన్నికల ఇంచార్జ్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేరటం జరిగినది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి భాస్కరరావు మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ రైతు అధ్యక్షులు భాస్కరరావు సర్పంచ్ కుమార్ ఉప సర్పంచ్ రమేష్ వార్డు సభ్యులు గ్రామ పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## బిజెపి అధికారంలోకి వస్తే తెల్ల రేషన్ కార్డులు ఇప్పిస్తా
### తెలంగాణలో బీసీని సీఎం చేస్తానన్న మోది
### రైతు కూలీలకు ఐదు లక్షల రైతు బీమా
### పిల్లల చదువులకి ఉచితంగా ఇంగ్లీష్ మీడియం
### ఇంట్లో ఉన్న ముసలి వాళ్ళకి ఇద్దరికీ ఫించన్ ఇప్పిస్తా
### కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి

మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 15రంగారెడ్డి జిల్లా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా. కల్వకుర్తి నియోజకవర్గం, మాడుగుల దొడ్లపాడు,గుడితాండ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.గ్రామానికి విచ్చేసిన సందర్భంగా.డప్పు చప్పుళ్ళతో, కోలాట నృత్యాలతో, మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికిన ఆడబిడ్డలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మరియు ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.బలహీనవర్గాలకు రాజ్యాధికారం రాలేదు కాబట్టి మోదీ హామీ ఇచ్చారు. దీన్ని తెలంగాణ అంతా అందిపుచ్చుకోవాలి. మొత్తం తెలంగాణ ఓట్లు వేస్తేనే బీసీ సీఎం సాధ్యం అవుతుంది.బీజేపీ అధికారంలోకి వస్తే అర్హులందరికీ తెల్లరేషన్.కార్డులు ఇస్తాం. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కట్టుకోవడానికి డబ్బులు ఇస్తాం. సొంత ఇంటికల నిజం చేస్తాం.పిల్లలకి ఇంగ్లీష్ మీడియం విద్య ఉచితంగా అందిస్తాం నాణ్యమైన వైద్యం ఉచితంగా అందిస్తాం. ముసలివాళ్లు ఇద్దరికీ పెన్షన్ ఇస్తాం.రైతు కూలీలులకు కూడా 5 లక్షల భీమా అందిస్తాం.మహిళలకు ఇన్సూరెన్స్ డబ్బులు మేమే కడతాం ఒక్క కేజీ తరుగులేకుండా ధాన్యం కొనుగోలు చేస్తాం.మొత్తం దేశంలో బెల్ట్ షాపులు పెట్టి తాగిపించడంలో తెలంగాణ నంబర్ వన్. మద్యం మీద ఆదాయం 10,700 కోట్లు ఉంటే 45 వేల కోట్లు అయ్యింది.బెల్ట్ షాపులు బంద్ చేస్తే జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొనివచ్చారు.కేంద్రం నిధులు ఇవ్వకపోతే గ్రామపంచాయితీ సఫాయి కార్మికులకు కూడా జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు నీకు ఉన్న అప్పు మాత్రమే అప్పు కాదు ప్రభుత్వ అప్పు కూడా నీ తలకు పడుతుంది. తెలంగాణలో పుట్టబోయే బిడ్డమీద కూడా లక్ష 25 వేల రూపాయల అప్పుతో పుడుతుంది .ఉపఎన్నికల్లో నన్ను కేసీఆర్ చాపను రాకినట్టు రాకిందు.నేను ఈసారి డబ్బులు ఖర్చుపెట్టే స్థితిలో లేను ధైర్య లక్ష్మి మాత్రమే నా దగ్గర ఉంది.ఈకార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మండల నాయకులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది



## భగిని అస్తభోజనంలో పాల్గొని సోదరిని ఆశీర్వదించిన
## భారతీయం చైర్మన్ డా" రమేష్ సాగర్-గణేష్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికర్మన్ ఘాట్ కాలనీలో సోదరి మొగిలి విజయలక్ష్మి లక్ష్మన్ ల పిలుపుమేరకు "భగిని హస్తభోజనం"కార్యక్రమానికి హాజరైన సోదరి మొగిలి విజయలక్ష్మిని ఆశీర్వదించిన సోదరులు భారతీయ చైర్మన్ వివేకానంద మెడికల్ సెంటర్ నిర్వాహకులు డా" రమేష్ సాగర్- యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ కల్లెట్లనర్సింగ్ సాగర్ కార్తీకమాస రెండో రోజు సంవత్సరానికి ఒక్కరోజు "యమ ద్వితీయ "అన్నా తమ్ముళ్లకు భోజనం పెట్టి ఆశీర్వాదం తీసుకుంటే దీర్ఘ ఆయుష్షు లభిస్తుందని పురాణాలు చెబుతున్నవి "భగిని అస్తభోజనం"వివరాలు యమధర్మరాజుని తన సోదరి భోజనానికి ఎప్పుడు పిలిచినా నరకంలో బిజీగా ఉండే యమ ధర్మరాజు సంవత్సరాలు గడుస్తున్న ఎన్నడు పోలేదు చివరికి సోదరి పిలుపును ఒకరోజు ఒప్పుకొని సోదరి ఇంటికి భోజనానికి వెళ్ళాడు సోదరి ఇంట్లో భోజనంచేసి సోదరికి ఏం కావాలో కోరుకోమని చెప్పాడు చెల్లి ఎన్ని సంవత్సరాలుగా భోజనానికి పిలిచిన రాలేదు ఈరోజు వచ్చి నా కోరికను మన్నించి భోంచేశారు ఈరోజు చరిత్రలో నిలిచిపోయేలా దీవించుఅని తెలిపింది సోదరి యమధర్మరాజు తన సోదరి కోరికను భగిని హస్తభోజనం."రోజున ప్రతి సోదరి తన అన్న తమ్ముళ్లకు భోజనం పెట్టి ఆశీర్వాదం తీసుకుంటే"దీర్ఘ ఆయుష్షు లభిస్తుందని వరం ఇచ్చాడు నాటి నుండి నేటి వరకు సోదరీలు కార్తీక మాసం రెండోరోజు సంవత్సరానికి ఒక్కరోజు "భగిని హస్తభోజనం" నిర్వహిస్తున్నారు తన అన్న తమ్ముళ్ల భోజనం పెట్టి వారి నుండి ఆశీర్వాదాలు పొందుతున్నారు



## తాటి కోల్ లో గడపగడపకు
## ప్రచారం నిర్వహించిన సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి

దేవరకొండ నవంబర్ 15 వార్త మిర్రర్ పేదల మెచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రాబోతుందని తాటి కోల్ గ్రామ సర్పంచ్,రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మహిళా అధ్యక్షురాలు, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ అన్నారు. బుధవారం నాడు దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ గెలుపు ను ఆకాంక్షిస్తూ గ్రామంలో ప్రతి గడపగడపకు ఆమె ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి తమ అమూల్యమైన ఓటును వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ కు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు అవుతాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప గ్రామాలలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమే అని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ మెంబర్ అశోక్,పబ్బు వెంకటేష్, మాజి ఎంపీటీసి జులురు అంజయ్య నాయకులు పాల్గొన్నరు...



## బిఆర్ఎస్ పాలనలో సింగరేణి
## దివాలా సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకుంటాం
### చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి

మందమర్రి, నవంబర్ 15,వార్త మిర్రర్:-రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిలో అధికారంలోనున్న బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం టిబిజికెఎస్ పాలనలో నేడు సింగరేణి దివాలా తీసే పరిస్థితి నెలకొందని చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు.బుధవారం ఆయన ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించాలి ఈ సందర్భంగా ఆయన గనిపై ఏఐటీయూసీ, ఐఎన్టీయుసి లతో కలిసి ద్వార సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వస్తే సింగరేణి సంస్థ, ప్రజలు బాగుపడతారని భావించినప్పటికీ బిఆర్ఎస్ తొమ్మిది ఏండ్ల పాలనలో ప్రజాభిష్టం మేరకు పాలన జరగపోవడంతో బిఆర్ఎస్ అరాచక పాలనపై ప్రజలు విసిగి చెందారని తెలిపారు. సింగరేణిలో కొత్త గనులు, కొత్త ఉద్యోగాలు రాలేదని, సింగరేణికి బొగ్గు,విద్యుత్ బకాయిలు 29 వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉండగా వాటిని ముఖ్యమంత్రి కేసీఆర్ కమిషన్ కోసం కాళేశ్వరం ప్రాజెక్టుకు మళ్లించాడని ఆరోపించారు. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కమిషన్ల కోసం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కృంగిపోయి, ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందన్నారు. సింగరేణి సంస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏటీఎంలా వాడుకుంటున్నాడని, సంస్థ నిధులను ప్రభుత్వ పథకాల పేరుతో మళ్లిస్తున్నాడని, సింగరేణి నిధులను ఇతర ప్రాంతాలకు తరలించకపోతున్న స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ పట్టించుకోలేదని ఆరోపించారు. సింగరేణి కి సంబంధించిన కోట్లాది రూపాయలను సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ లలో ఖర్చు పెడుతూ, సింగరేణిలో మాత్రం మౌలిక వసతులు కల్పించడం లేదని, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి సింగరేణిలో ఏ ఒక్క భూగర్భ గని ప్రారంభించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకుంటామని పార్టీ అధినేత రాహుల్ గాంధీ స్వయంగా తెలిపారని గుర్తు చేశారు.తన తండ్రి కాకా వెంకటస్వామి కృషితోనే దేశ వ్యాప్తంగా బొగ్గు ని కార్మికులకు పెన్షన్ అందుబాటులోకి వచ్చిందని,అదేవిధంగా బొగ్గు గని కార్మికుల జీతాల పెరుగుదల మొదలైందని, నష్టాల్లో ఉండి మూతపడేందుకు సిద్ధమైన సింగరేణి సంస్థను కాపాడిన ఘనత కాకా వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు.టిఆర్ఎస్ రాక్షస పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం బంగారు మయమైందన్నారు. నియోజకవర్గ ప్రజలు బాల్క సుమన్ పాలనతో విసిగిపోయారని,ఆయన ఇసుక దందా వలనే కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయాయని ఆరోపించారు. నవంబర్ 30న కార్మికులందరూ ఏకతాటిగా చేతి గుర్తుకు ఓటు వేసి, తనను గెలిపించాల్సిన కోరారు. స్థానిక ఎమ్మెల్యే ఆగడాలు నశించాలి అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ సాధ్యమని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కార్మికుల సొంతింటి కలను నెరవేర్చడంతో పాటు కార్మికులకు ఇంటి నిర్మాణానికి వడ్డీ లేని రుణం అందిస్తూ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు.ఈసందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసి) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంస్థకు చెల్లించాల్సిన వేలకోట్ల బకాయిలను చెల్లించడం లేదని ఆరోపించారు. సింగరేణిలో పెరిగిన రాజకీయ జోక్యం వలన సింగరేణి ఆదోగతి పాలైందన్నారు. సింగరేణి పరిరక్షణకు సిపిఐ పార్టీ మొదటి స్తున్న కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి చెన్నూరు లో గడ్డం వివేక్ వెంకటస్వామి ని, గెలిపించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా కార్మికులను పలకరిస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ, విప్ కాంగ్రెస్ నేత నల్లాల ఓదెలు, ఐఎన్టీయూసి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, ఏఐటీయూసి నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్ కంది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్,బింగి శివ కిరణ్, ముజాహిద్, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు ఎలక్షన్ కమిషన్ సభ్యులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 16సిద్దిపేట జిల్లా ,బెజ్జంకి మండల పరిధిలోని బెజ్జంకి ఎస్స్ రోడ్డు ఆవరణలో తనిఖీలలో భాగంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుగ్గిళ్ళలో ప్రచారం ముగించుకొని తిరిగి వెళుతుండగా బెజ్జంకి ఎక్స్ వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ వాహనాలను ఆపి తనిఖీ చేస్తున్న పోలీస్ ఎలక్షన్ కమిషన్ సిబ్బంది.వారికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూర్తిగా సహకరించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు,ఎలక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పాలనలో సింగరేణి కార్మికులు అధోగతి పాలు
## రాబోయే సింగరేణి ఎన్నికల్లో ఐఎన్టియుసి ఒంటరిగా పోటీ

మందమర్రి, నవంబర్ 15,వార్త మిర్రర్:-సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం గెలిచిన బిఆర్ఎస్ అనుబంధ టిబిజికెఎస్ పాలనలో కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా, యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ, తొత్తులుగా మారి, సింగరేణి కార్మికులను అధోగతి పాలు చేశారని ఐఎన్టియుసి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కాంపెల్లి సమ్మయ్య,కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లు ఆరోపించారు.బుధవారం పట్టణంలోని ఐఎన్టీయూసి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో ఇసుక దందాతో స్థానిక ఎమ్మెల్యేలు కలప, బొగ్గు దందాలు చేస్తూ, ప్రశ్నించిన వారిని బెదిరిస్తూ, రాష్ట్రాన్ని అధోగతి పట్టించారని ధ్వజమెత్తారు.బిఆర్ఎస్,టిబిజికెఎస్ ల అరాచక పాలనను ఐఎన్టీయూసి, కాంగ్రెస్ లుగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సింగరేణిలో టిబిజికెఎస్ గెలిస్తే కార్మికుల్లో కుటుంబాలలో దివ్వెలు వెలిగిస్తామని,వారికి, వారి డిపెండెంట్ల భవిష్యత్తు మారుస్తామని, టిబిజికెఎస్,బిఆర్ఎస్ లు ప్రజలను, కార్మికులను మోసం చేసి గెలిచి, అనంతరం కేవలం వారి కుటుంబాలను మాత్రమే బంగారమయం చేశారని ఆరోపించారు. తెలంగాణ పేరుతో మోసం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను, నియోజకవర్గంలో బాల్క సుమన్ ను ఇంటికి పంపే విధంగా ఐఎన్టీయూసీ కృషి చేస్తుందన్నారు. కాకా వెంకటస్వామి వారసులైన గడ్డం వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్ లు అవినీతి లేన ఆరోపణలు లేనివారని, ఎక్కడ వారు మోసం చేసిన దాఖలాలు లేవన్నారు. పారిశ్రామికవేత్తలుగా, సేవా భావంతో ట్రస్టు ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నారని, చెన్నూరు నియోజకవర్గాన్ని, పెద్దపల్లి పార్లమెంట్ ను అభివృద్ధి చేస్తూ, గత 50 ఏళ్లుగా వారికి ఇక్కడి ప్రజలతో బంధాలు ఉన్నందున వారు ఖచ్చితంగా స్థానికులే అని స్పష్టం చేశారు. గతంలో సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి, మూసివేసే దశలో సంస్థను కాపాడిన చరిత్ర కాకా వెంకట స్వామికి కలదని ,అదే విధంగా జైపూర్ పవర్ ప్లాంట్ తీసుకొచ్చిన ఘనత గడ్డం వినోద్ దని గుర్తుచేశారు. నియోజకవర్గంలో కబ్జాదారులను, మోసపూరిత వ్యక్తులను పారద్రోలేలా, స్థానికేతర పాలన నుండి నియోజకవర్గానికి విముక్తి కలిగించేలా ఐఎన్టీయూసీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సింగరేణి ఎన్నికల్లో ఐఎన్టీయూసీ ఒంటరిగా గడియారం గుర్తుపై మాత్రమే పోటీ చేస్తుందని, వేరే కార్మిక సంఘం చేస్తున్న ప్రచారం అవాస్తమని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పాలనలో సింగరేణి కార్మికుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని ఆరోపించారు.టిబిజికెఎస్ నాయకులు మెడికల్ అన్ ఫీట్ ల పేరుతో లక్షలాది రూపాయల కార్మికుల శ్రమను లూటీ చేస్తున్నారని, క్వార్టర్ల పేరుతో,అదేవిధంగా ప్రతి పనిలో కమిషన్లు తీసుకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఐఎన్టీయూసీ మద్దతుతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బలంగా ప్రజల్లోకి దూసుకుపోతున్నారని తెలిపారు. సింగరేణి పరిరక్షణ ఐఎన్టీయూస్ సాధ్యమని స్పష్టం చేశారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు గడ్డం వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్ లపై అవాక్కులు చెవాక్కులు పేలుతే సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి నాయకులు బత్తుల వేణు, రాంబాబు, వెంకటస్వామి, పుల్లూరి లక్ష్మణ్, కారుకూరి తిరుపతి, కాపర బోయిన చక్రపాణి, ప్రసాద్, స్వామి ,హరీష్, కొప్పుల బాబు, అశోక్, ఎస్ రామన్న, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో
## బిఆర్ఎస్ లో చేరిన కో ఆప్షన్ సభ్యులు నరసింహ్మా గౌడ్

మునుగోడు (వార్త మిర్రర్): మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ ,అంగన్వాడి సెంటర్లకు తమవంతు చెయుతనిస్తున్న గ్రామ పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ్మా గౌడ్ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు..కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు యసరానీ దినేష్, ముచ్చపోతుల శ్రీకాంత్ తో పాటు 50 మంది యువకులు చేరారు.వీరికి మంత్రి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు..అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని మూడవసారి తెలంగాణలో ఏర్పడేది బీ ఆర్ ఎస్ ప్రభుత్వమే అన్నారు.. ఈ కార్యక్రమములో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి,పోలగోని సైదులు గౌడ్,పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,యడవెల్లి సురేష్ కుమార్,మిరియాల మధుకర్,జాజుల సత్యనారాయణ,దుబ్బ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల
## ఉపసంహరణ ప్రక్రియ బుధవారంతో పూర్తి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 15అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్లు దాఖలు చేసిన ఎమ్మెల్యే అభ్యర్థుల ఉపసంహరణ బుధవారంతో ముగిసింది. నియోజకవర్గంలో స్వతంత్ర, వివిధ రాజకీయ పార్టీల నుండి పోటీకి దాఖలు చేసిన మొత్తం నామినేషన్లు 39.తిరస్కరించబడినవి 04.ఉపసంహరణ చేసుకున్నవారు 7 గురు. 14 వ తేదీన ఒకరు,15 వ తేదీన 06 గురునామినేషన్ వేసిన వారిలో ఉపసంహరణ చేసుకున్న అభ్యర్థుల పేర్లు ఈ విధంగా ఉన్నాయి. రమావవత్ పద్మా నాయక్ (రెబల్ – బి ఆర్ ఎస్)దండెం రాంరెడ్డి, (రెబల్ – కాంగ్రెస్) తరిగొప్పల మహేందర్ (రిటైర్డ్ జడ్జి – ఇండిపెండెంట్) నోముల కార్తీక్ గౌడ్ (ఇండిపెండెంట్) డబ్బికర్ శ్రీనివాస్ (రెబల్ – బి ఆర్ ఎస్)చిక్కుడు గుండాలు ఆర్వో యాచారం మండలం (స్వతంత్ర)7) అబ్దుల్లాపూర్మెట్ మండలానికి చెందిన కొంతం మాధవ రెడ్డి ఆర్వో బ్రాహ్మణపల్లి ఈ ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ వేసి బుధవారం ఉపసంహరించుకోగా మిగిలిన వారు 28 మంది అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీకి సిద్ధంగా నిలిచారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తెలిపారు.

# బిఆర్ఎస్ ను వీడిన మూడవ వార్డు ప్రజలు

## భారీగా వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక
## పార్టీలో చేరిన వార్డు ప్రజలు, యువకులు, మహిళలు



మందమర్రి, నవంబర్ 15,వార్త మిర్రర్:-మలి దశ తెలంగాణ ఉద్యమంలో పట్టణంలో టిఆర్ఎస్ పార్టీని స్వాగతిస్తూ, మొదటిసారి టిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపి, పార్టీ జెండాను నెలకొల్పి, తెలంగాణ ఉద్యమంలో,టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఇంతకాలం పార్టీని అంటిపెట్టుకున్న పట్టణంలోని మూడవ వార్డు ప్రజలు టిఆర్ఎస్ నేటి బిఆర్ఎస్ ను వీడి చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.తెలంగాణ ఉద్యమకారుడు దాసరి ఎల్లారం,తెలంగాణ ఉద్యమ కారుడు కొలుగూరి విజయ్ కుమార్,వార్డ్ యువత గాదె రాజు, బబ్బెర విజయ్, బండ రాకేష్, ఎండి అక్బర్ ల ఆధ్వర్యంలో మూడవ వెంకటేశ్వర టెంపుల్ ఏరియా కు చెందిన సుమారు 300 మంది ప్రజలు, యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా ఇంతకు ముందు ఇదే మూడవ వార్డ్ ఫిల్టర్ బెడ్ ఏరియాకి చెందిన సుమారు 300 మంది ప్రజలు కాంగ్రెస్లో చేరగా, నేడు అదే మూడవ వార్డ్ ఎస్వీ టెంపుల్ ఏరియాకి చెందిన ప్రజలు సుమారు300 మంది బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి వివేక్ వెంకటస్వామి, నల్లాల ఓదెలు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సదానందం యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరై,వారికి పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వివేక్ వెంకటస్వామి, నల్లాల ఓదెలు మాట్లాడుతూ,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వస్తే సింగరేణి సంస్థ, ప్రజలు బాగుపడతారని భావించినప్పటికీ బిఆర్ఎస్ తొమ్మిది ఏండ్ల పాలనలో ప్రజాభిష్టం మేరకు పాలన జరగపోవడంతో బిఆర్ఎస్ అరాచక పాలనపై ప్రజలు విసిగి చెందారని తెలిపారు. సింగరేణిలో కొత్త గనులు, కొత్త ఉద్యోగాలు రాలేదని, సింగరేణికి బొగ్గు,విద్యుత్ బకాయిలు 29 వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉండగా వాటిని ముఖ్యమంత్రి కేసీఆర్ కమిషన్ కోసం కాళేశ్వరం ప్రాజెక్టుకు మళ్లించాడని ఆరోపించారు. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కమిషన్ల కోసం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కృంగిపోయి, ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందన్నారు. సింగరేణి సంస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏటీఎంలా వాడుకుంటున్నాడని, సంస్థ నిధులను ప్రభుత్వ పథకాల పేరుతో మళ్లిస్తున్నాడని, సింగరేణి నిధులను ఇతర ప్రాంతాలకు తరలించకపోతున్న స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి సింగరేణిలో ఏ ఒక్క భూగర్భ గని ప్రారంభించలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణకు బదులు ఆయన కుటుంబాన్ని బంగారం మయం చేసి, రాష్ట్రాన్ని బూడిద తెలంగాణగా మార్చారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ సొంత పార్టీ నేతలనే అవమానులు గురిచేశాడని ఆయన దగ్గర ఉన్న నాయకులు గతిలేక, బానిసలుగా బతుకుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు 100 హామీలు 1000 అబద్ధాలు చెప్పాడని, కాంగ్రెస్ తోనే రాష్ట్రంలో, నియోజకవర్గంలో మార్పు సాధ్యమని పిలుపునిచ్చారు. ఇంటికో ఉద్యోగం ఇస్తారన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగాలు ఇవ్వకపోగా, నిరుద్యోగులను అవమానించారని,దాంతో అనేక మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం రాక ప్రవళిక అనే మహిళ నిరుద్యోగిని ఆత్మహత్య చేసుకుంటే రాష్ట్ర మంత్రి కేటీఆర్ దానిని వక్రీకరించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. వీధి దీపాలతో వెలుగు రాదని, ప్రజల బతుకులను వెలుగులతో నింపాలని సూచించారు.తమకు చెందిన సంస్థల్లో 200 మందికి ఈ ప్రాంతం వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుమారు పదివేల కోట్ల రూపాయలు పన్నులు చెల్లించమని తెలిపారు.ట్రస్టు ద్వారా ప్రజలకు బోరువెల్స్, పాఠశాలలకు బెంచీలు, గదుల నిర్మాణం తదితర అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. ఉద్యమంలో ఎవరు ఎన్ని బెదిరింపులకు పాల్పడిన భయపడలేదని, కేసీఆర్ అవినీతిపై గత నాలుగు సంవత్సరాలుగా నిరంతరం పోరాటం చేస్తున్నానని వివరించారు. చివరికి మొన్నటికి మొన్న తమకు చెందిన ఫ్యాక్టరీని మూసివేసిన ఫ్యాక్టరీ కార్మికులకు ఉపాధి కల్పించి, వారికి అండగా ఉన్నామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక్కడి ప్రాంతంలో ఇసుక,భూ దందాలతో వేల కోట్ల రూపాయలు లూటీ చేశారని ఆరోపించారు. ఓట్ల కోసమే ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేసి, అనంతరం వాటికి రద్దుచేసి, నిరుద్యోగుల ఆత్మహత్యలకు బిఆర్ఎస్ ప్రభుత్వం కారణమైందాన్ని విమర్శించారు. ఎమ్మెల్యేగా బాల్క సుమన్ గెలిచిన అనంతరం సుమన్ కన్నా ఎక్కువసార్లే తాను నియోజకవర్గంలో పర్యటించానని, నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్య చేసుకుంటే కనీసం ఎమ్మెల్యే బాల్కా సుమన్ ఆ కుటుంబాలను పరామర్శించిన దాఖలాలు లేవని విమర్శించారు.తన తండ్రి కాకా వెంకటస్వామి కృషితోనే దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికులకు పెన్షన్ అందుబాటులోకి వచ్చిందని,అదేవిధంగా బొగ్గు గని కార్మికుల జీతాల పెరుగుదల మొదలైందని, నష్టాల్లో ఉండి మూతపడేందుకు సిద్ధమైన సింగరేణి సంస్థను కాపాడిన ఘనత కాకా వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు బాల్క సుమన్ పాలనతో విసిగిపోయారని,ఆయన ఇసుక దందా వలనే కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయాయని ఆరోపించారు. నవంబర్ 30న ప్రజలందరూ ఏకతాటిగా చేతి గుర్తుకు ఓటు వేసి, తనను గెలిపించాల్సిన కోరారు. స్థానిక ఎమ్మెల్యే ఆగడాలు నశించి, అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి సదానందం, ఇస్సాక్, మంద తిరుమల్ రెడ్డి,ఎండి ముజాహిద్, వార్డ్ నాయకులు పచ్చిక తేజ,దేశమల్ల సిద్ధు,అరుణ్,ప్రవీణ్,కౌట్ల మోహన్, సత్యనారాయణ, సాబీర్,వసంత్, మహిళా నాయకురాలు కనక లక్ష్మీ, జ్యోతి, లావణ్య, రాజమణి తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి అధిష్టానం అసెంబ్లీ
## ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతిచ్చిన టిడిపి కార్యకర్తలు ఉండాలి

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ నవంబర్ 15 టీడీపీ అధిష్టానం ఆలోచన విధానాకి అనుగుణంగా అసెంబ్లీ ఎన్నికల లో వ్యవరిస్తామని టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ తెలిపారు.చౌటుప్పల్ టీడీపీ కార్యాలయంలో టీడీపీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవ్వరికి మద్దతు ఇవ్వాలనే దానిపై ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని చేప్పారు.తెలంగాణా ప్రజలు టీడీపి ని కోరుకుంటూన్నప్పటికి చంద్రబాబు పై అక్రమ కేసు పెట్టి 53 రోజులు జైల్లో పెట్టడం తో పాటు కొన్ని ప్రత్యేక పరిస్థితిల రీత్యా టీడీపీ దూరంగా ఉన్న విషయాన్ని గమనించాలని అన్నారు. చంద్రబాబు జైలుకు వెళితే రాష్టంలో లక్షల మందిరోడ్ల మీదికి వచ్చి టీడీపీ కి బాబుకు మద్దతుతెలిపారని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అనుగుణంగా టీడీపీ పనిచేస్తుందని చెప్పారు. పేదల కు వేదకైనా టీడీపి ని కష్ట కాలం లో కాపాడుకోవాలని కోరారు.ఈ సమావేశం లో మండల పార్టీ అధ్యక్షులు ఎండీ హన్ను. బడుగు లక్ష్మయ్య.సిలువేరు నరసింహ.నెట్టు శ్రీకాంత్.నల్ల పర్వతాలు.బి మల్లారెడ్డి. మారగోని అశోక్.తడ్కా కోటేశ్వర్.ఎండీ వహిద్.సుంకరి జంగయ్య. తొర్పునూరి శ్రీను.సోమ్లా నాయక్. తదితరులు ఉన్నారు.



## కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే
## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తాయి
## మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ నవంబర్ 15 చౌటుప్పల్ మున్సిపల్ పరిధి 9వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కొరకు కూసుకుంట్ల అరుణ, కూతురు రమ్య, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మహిళలకు బొట్టుపెట్టి కారు గుర్తుపై ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలనికోరారు. కూసుకుంట్ల అరుణ మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దళిత బందు, రైతుబంధు, బీసీ బందు, కళ్యాణ్ లక్ష్మి, కెసిఆర్ కిట్టు, ఏదో రూపకంగా ప్రతి ఇంటికి వచ్చాయని గుర్తు చేశారు. కెసిఆర్ అధికారంలోకి రాగానే మహిళలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తారని అన్నారు. రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అనిఅన్నారు. మునుగోడు ప్రజలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు చౌటుప్పల్ మున్సిపల్ అన్ని వార్డులో సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ పనులు 95% పూర్తి కావడం జరిగిందని ఓటర్లకుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ కౌన్సిలర్ బొడిగె అరుణ మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు రేవతి, మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, బొడ్డు శ్రీనివాసరెడ్డి, ఉడుగు మల్లేష్ గౌడ్, బోడిగే ప్రభాకర్, తూర్పునూరి నరసింహ గౌడ్, భీమనగోని మల్లేష్, గంట నరేంద్ర సాగర్, రెడ్డిగోని మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## బీఆర్ఎస్ లో చేరికలు
## బడంగ్పేట్ బీఆర్ఎస్ కార్యాలయాన్ని
## ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ది సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ నవంబర్ 15 : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి సబితా ఇంద్రారెడ్డి.ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, పెద్ద ఎత్తున యువత బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికి గులాబీ కండువాలు కప్పి మంత్రి సాదరంగా బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి మహేశ్వరం బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థి,యువజన,ఉద్యోగ,ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ గార్లు తెలంగాణ రాష్ట్రంలో యువజన సంక్షేమానికి బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఒక లక్ష 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు,ప్రయివేటు రంగంలో 24 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయాన్నారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం రెండు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని,కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేసి లక్షల మంది ఉద్యోగులను రోడ్డు పాలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో 16 లక్షల ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయని,విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు రాగానే పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు పెంచకుండా,ఫలితాలు రాగానే పెంచుతారన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే 400 కే గ్యాస్ అందిస్తారని అన్నారు.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు 5 వేలు,4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ 6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు.మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా 3 వేలు అందిస్తామని,రైతు భీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు భీమా సౌకర్యం కలిస్తామన్నారు.




## ఇంటింటి ప్రచారం చేసిన భాజపా నాయకుడు

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ నవంబర్ 15 చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో లింగోజిగూడెం బూత్26,27, తాళసింగారం29 బూతుల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. చలమల్ల కృష్ణారెడ్డి సతీమణి రజిత రెడ్డి కుమారుడు వినయ్ రెడ్డి పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. చలమల్ల రజిత రెడ్డి మాట్లాడుతూ మునుగోడు అభ్యర్థిగా చలమల్ల కృష్ణారెడ్డి కమలం పువ్వు మీద ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. మునుగోడును ఒక అద్భుతమైన సుందరమైన నగరంగా తీర్చిదిద్దుటకై వచ్చామని అన్నారు. మాకు మంత్రి పదవులు, డబ్బులు సంపాదించుటకు కొరకు రాలేదని యువతకు ఉద్యోగాలు నాణ్యమైన రోడ్లను అభివృద్ధి చేయుటకు వచ్చామనిఅన్నారు. ప్రజా క్షేత్రంలోని ఉండి ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు రామనగోని శంకరయ్య, గుజ్జుల సురేందర్ రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఎస్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, భూత్ అధ్యక్షులు కడారి ఐలయ్య, ఉదరి రంగయ్య, బాతరాజు తరుణ్, నల్ల అంజయ్య, పిల్లి బుచ్చయ్య, తడక సురేఖ, గోశిక నీరజ, రామన గోని దీపిక , కడారి కల్పన తదితరులు పాల్గొన్నారు..

## చేవెళ్ల, మేడ్చెల్‌లో చల్లని రూపాయి...

# మహేశ్వరంలో చెల్లుతుందా?

కరోనా విపత్తులోనూ,
కష్టకాలంలో ప్రజలకు అండగా ఉన్నది నేను
ఎన్నికలు అయ్యాక ఇప్పుడు మీ ముందుకు
ఓట్ల కోసం వస్తున్న నేతలు కనిపిస్తారా??
మహేశ్వరంలో ఎంతో అభివృద్ధి చేశా...
ఇంకా చేయాల్సింది ఎంతో ఉంది
ప్రజలు ఆశీర్వదించి మళ్లీ గెలిపిస్తే
మరింత అభివృద్ధి చేసి చూపిస్తా
మహేశ్వరం బి ఆర్ ఎస్ అభ్యర్థి,
మంత్రి సబితా ఇంద్రారెడ్డి







( వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )

కరోనా లో కనిపించని నేతలు,కష్టాల్లో కనబడని నేతలు నేడు మీ ముందుకు వస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి సబితా ఇంద్రారెడ్డి

పేర్కొన్నారు. ఒక పార్టీ తరపున పోటీ చేస్తున్న నాయకునికి తాండూరు లో సీటు అడిగితే,మహేశ్వరం లో ఇచ్చారని ఇష్టం లేకున్నా పోటీ చేస్తున్నట్లు చెబుతున్నారని,రేపు ఎన్నికలు అయ్యాక వీళ్ళు కనిపిస్తారా? అని ప్రశ్నించారు.చేవెళ్ల లో చెల్లని రూపాయి,మేడ్చల్ లో చెల్లని రూపాయి మన మహేశ్వరం లో చెల్లుతుందా అంటూ ప్రజలను అడుగగా చెల్లదు అని వారంతా బదులిచ్చారు.కాలనీల సంక్షేమానికి కృషి చేసానని,అందరి ఆశీర్వాదాలు కావాలన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నంది హిల్స్ బస్ స్టాప్ దగ్గర 8, 9, 10, 11 వ డివిజన్ లకు సంబంధించి ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో మహేశ్వరం నియోజకవర్గ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి సబితా ఇంద్రారెడ్డి .ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలనుద్దేశించి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ....మీర్ పేట్ కాలనీలను బంజారాహిల్స్ కు దీటుగా తయారు చేయటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.నాడు వర్షాలు వస్తే ఇపుడు పోటీలో ఉన్న నాయకులు ట్రాక్టర్ లో తిరిగితే,మోకల్లోతు నీళ్లలో నేను తిరిగానని గుర్తు చేశారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే 400 కే గ్యాస్ అందిస్తారని అన్నారు.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు 5 వేలు,4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ 6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు.మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా 3 వేలు అందిస్తామని,రైతు భీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు భీమా సౌకర్యం కలిస్తామన్నారు.

లిమహేశ్వరం నియోజకవర్గములోని బడంగ్ పేట్,మీర్ పేట్,తుక్కుగూడ,జల్ పల్లి జంట కార్పొరేషన్లు,జంట మునిసిపాలిటీలలో 832 కోట్ల రూపాయల భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.జంట కార్పొరేషన్ల పరిధిలో ట్ర%శీ%క్ లైన్లు,నాళాల నిర్మాణాలతో వరదనీటి ముంపు సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులతోపాటు స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీదే విజయం

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోరుకుంటున్న ప్రజలు
ఎవరి నోట విన్న కాంగ్రెస్ కే ఈసారి ఛాన్స్ అంటున్నారు
బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నవారు మల్లారెడ్డి





వార్త మిర్రర్ – బాలాపూర్ : మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి అన్నారు. ఎవరిని అడిగినా ఈసారి కాంగ్రెస్ పార్టీకే ఓటు వేస్తామని చెబుతున్నారని, రాష్ట్రంలోనూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. మంగళవారం నాడు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అల్మాస్ గూడ 24 వ డివిజన్ లో కే ఎల్ ఆర్ మద్దతుగా బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. డివిజన్ లో మల్ రెడ్డి రంగారెడ్డి నగర్,వైస్సార్ నగర్ ,ఫేస్ 1, 2 కాలనీలలో ఇంటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే ఆరు గ్యారంటీల ను ప్రజలకు తెలియజేశారు.

# బడంగ్‌పేట్‌లో లార్డ్స్ స్కూల్ స్పోర్ట్స్ మీట్

### ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు







వార్త మిర్రర్, బాలాపూర్ : బడంగ్ పేట్ ని లార్డ్స్ పాఠశాలలో పండిట్ నెహ్రూ పుట్టినరోజు వేడుకలు, స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ శిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని విజేతలకు పతకాలు, అభినందన పత్రాలు అందజేసి, అభినందించారు. ఈ సంద్భంగా చైర్మన్ మాట్లాడుతూ, లార్డ్స్ పాఠశాలలో కేవలం విద్యకే కాకుండా క్రీడలకు సైతం ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థి యొక్క సంపూర్ణ వికాసానికి సరియైన శిక్షణ ఇస్తున్నామన్నారు. వైస్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థి యొక్క అంతర్గత నైపుణ్యాలను వెలికితీసి వారి పరిపూర్ణ వికాసాన్ని పెంపొందించడంలో లార్డ్స్ స్కూల్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఇటీవల గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ఎస్ ఎఫ్ ఏ లో విజయకేతనం ఎగరేసిన విద్యార్థులను అభినందిస్తూ , పతకాలను, అభినందన పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అమితంగా అలరించాయి. ప్రిన్సిపాల్ ఆర్. సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ రెడ్డి, ఇంఛార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సంస్థాన్ లో బిఆర్ఎస్ బిజెపికి ఎదురుగాలి.!
## రోజు రోజుకి క్యాడర్ ని కోల్పోతున్న కారు" కమలం.!

### భారీ చేరికలతో బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీ.!



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామంలో బిజెపి బిఆర్ఎస్ పార్టీలు సొంత క్యాడర్ ని కోల్పోతున్న వైనం.! భారీ వలసలతో కళకళలాడుతున్న కాంగ్రెస్ దేశం కోసం.! ధర్మం కోసం.! పోరాడాలని బిజెపి నాయకులు ఎంత చెప్పినా.! నమ్మని కార్యకర్తలు అధికార పార్టీ బిఆర్ఎస్ నాయకులు "బీసీ కుల వృత్తుల వారి లక్ష రూపాయల స్కీం అందజేస్తామని"చెప్పిన బిసి బంధు ఇస్తామని హామీ ఇచ్చిన.! గృహలక్ష్మి లబ్ధిదారులుగా ఎన్నుకుంటామని చెప్పినా.! ఎన్ని హామీలు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీని వీడుతున్న నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి ఆధ్వర్యంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు.! సంస్థాన్ లో బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు నారాయణపూర్ ఉప సర్పంచ్ ఉప్పరగొని సంజీవ బొమ్మర మోని సుందర మోని రాములు బుగ్గ పట్ల వెంకటేష్ ఎరగని రాములు, భూపని సంజీవులు భూపతి యాదగిరి బోయిని రాజు పల్లె రాములు రెడ్డి రవి కర్నాటి నవీన్ సురపల్లి భాను ప్రకాష్ చెరుపల్లి అంజయ్య దోర్నాల దాసు ఏలే సతీష్ చిలువేరు శ్రీనివాస్ బొంగు రాజుగౌడ్ వలిగొండ బిక్షం గుజ్జల బిక్షం కోట్ల స్వామి చెదురుపల్లి అబ్బయ్య రాచకొండ శ్రీకాంత్ మండలం సత్తయ్య పుచ్చల కృష్ణయ్య భోగిని అర్జున్ భోగిని రాజు గుజ్జల శివ తదితరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్ కాంగ్రెస్ నాయకులు గుప్త ప్రేమ్ చందర్ రెడ్డి రాచకొండ రమేష్ మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ జిల్లా చేనేత యువజన విభాగం నాయకులు వీడెం సాయి కిషోర్ నేత ప్రైమరీ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ దూసరి వెంకటేష్ గునిగంటి రాజు తదితరులు పాల్గొన్నారు

